Sri P. Ranga Reddi :—అధ్యక్షా, మీరు ఈ రోజున ఈ ఉన్నతమైన స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా హృదయపూర్వకమైన అభివందనాలు తెలియచేస్తున్నాను. ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు, ప్రతి పక్షనాయకులందరు సముచితమైన సలహాలు ఇచ్చి, సాంప్రదాయాలు గురించి చెప్పివున్నారు. వాటిని గురించి ఏవిధమైన సలహాలు ఇచ్చేదానికి నాకు సమర్థత లేదు. ఈరోజున ఏకగ్రీవంగా మీరు ఎన్నిక అయిన సందర్భంలో, గత 13, 14 మాసాల కాలంలో అనేకమైన సునిశితమైన సమస్యలపై సలహాలు ఇవ్వాల్సి వచ్చినపుడు మీరు సబబుగా ఎటువంటి సలహాలు ఇచ్చినారో జ్ఞాపకం చేసుకుంటే నిజంగా ఈ స్థానానికి సరియైన పెద్దలు వచ్చినారని చాలా సంతోషదాయకంగా వున్నది. పెద్దలు మాట్లాడిన తరువాత నేను మాట్లాడడం అవసరం లేకపోయినా, అందరి తరఫున ఈ విషయం చెప్పాలని నిలబడ్డాను. ఇక్కడ సభ్యుల హక్కులు, అధికారాలు వీటన్నింటిని కాపాడుతారనే విషయంలో ఏవకనికి సందేహంలేదు. శాసనసభ్యులు శాసనసభలో జీవితం గడపడమే కాకుండా బైటకూడా వారి జీవితం సంతోషదాయకంగా చేయడానికి మీరు తోడ్పడాలని జ్ఞాపకం చేస్తున్నాను. శాసనసభల్లో ఎల్లప్పుడూ ఈ కార్యక్రమానికి లోబడివుంటే శాసన సభ్యులలో ఉత్సాహం లేకుండా వుంటుంది. అది తగ్గకుండా ఆటలు, పాటలు సభ్యులకు లభించడానికి మీరు తోడ్పడాలి. ఈ సందర్భంలో సభానాయకుడైన ముఖ్య మంత్రిగారు మనకు కావలసిన సౌకర్యాలు ఇవ్వగలుగుతారని నాకు సంపూర్ణమైన విశ్వాసం వున్నది. దీన్ని కలుగ చేయడానికి మీరు తోడ్పడాలి. మనం ఇదివరలో రూల్సుకమిటీని అని ఒక కమిటీ ఏర్పాటుచేశాము. మన శాసనసభకు కావలసిన రూల్సు తయారుచేయడానికి ప్రయత్నం చేశాము. ఆ ప్రయత్నం మధ్యలో నిలిచిపోయింది. రూల్సు అన్నింటిని దృష్టిలో పెట్టుకుని మన శాసనసభకు కావలసిన రూల్సు సత్వరంగా చేసుకుంటే గత శాసనసభలో ఏర్పడిన చిక్కులు లేకుండా చేయడానికి వీలు అవుతుంది. ఈ సంగతి తమకు మనవి చేస్తూ, మరొకపర్యాయం మిమ్ములను అభినందిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

Srimathi C Ammanna Raja.—గౌరవనీయులైన సభాధ్యక్షా, శాసన సభ్యులుగాను జిల్లాబోర్డు అధ్యక్షులుగాను యూనివర్సిటీలోను మీఅనుభవాన్ని మాకు కలుగజేసిన తరువాత మిమ్ము లను ఏకగ్రీవంగా ఈ పదవికి ఎన్నుకునే అవకాశం మాకు కలుగచేసినందుకు మిమ్ములను అభినందిస్తు న్నాను. 140 మంది సభ్యులువున్న క్రిందటి సభలో అధ్యక్షులుగా వుండడానికి నిరాకరించినా, 196 మందివున్న ఈ సభకు అధ్యక్షులుగా మీరు రావడం మా అదృష్టం అని మేము అనుకొంటు న్నాము. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత సభాధ్యక్షులుగా వచ్చిన మీకు ఇది ఒక మంచి అవకాశమే అయినప్పటికి, దీనిలో చాలా కష్టసుఖాలున్నాయి. భాషారాష్ట్రాలు వచ్చాయి కాబట్టి ముఖ్యంగా స్వంతభాషలోనే అన్ని జరపాలని వుంటుంది. దీనికి కావలసిన precedents యావత్తు ఇంగ్లీషులో వున్నాయి. వీటిని refer చేసి చెప్పడానికి చాలా కష్టంగావుంటుంది. ఏది out of order, ఏదికాదో మీరు నిర్ణయించాల్సి వుంటుంది. మీరు చేసిన నిర్ణయాలు సాంప్రదాయాలుగా ఏర్పడు తాయి కాబట్టి ఇది చాలా ముఖ్యమైన విషయం. నాకు తెలుసు, మీరు అన్నిపార్టీలకు న్యాయం చేస్తారని, అందువల్లనే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని కూడా. కాని దీంట్లో కొన్నికష్టాలు వున్నాయి. ముఖ్యంగా భాషవిషయంలో, తెలుగులో మాట్లాడలేనివారు కొందరున్నారు. ఇంగ్లీషులో, హిందీలో మాట్లాడుతారు, తెలుగు తప్ప తెలియనివాళ్లూ వున్నారు. అటువంటి వారు చాలామంది వున్నారు. ఒక విషయంమీద వోటు తీసుకోవలసిన అవసరం వచ్చినపుడు, చెప్పిన విషయాలు తెలియకుండా వోటుచేయడం సబబుకాదు. అందుచేత అటువంటి ఉపన్యాసాలు విషయంలో translations ఏర్పాటు చేయిస్తారో, ఏమో, తెలియదు కాని ఇది చాలా ముఖ్యమైన విషయం.

తరువాత ఈరోజు ఈసభలో కూర్చొంటే, అందరు ఏవిధంగా feel అవుతున్నారో తెలియదు గాని, నాకుమాత్రం ఈ Hall చాలదని అనిపిస్తున్నది. ఎందుకంటే, 196 మంది సభ్యులు, ఉన్నారు. అనేకమంది ప్రేక్షకులున్నారు, ఇంత staff ఉన్నారు. ఇంతమంది ఇందులో ఉంటే ఒకమాదిరి suffocating గా ఉన్నట్లు తోస్తున్నది. ఏదో 1, 2 రోజులు ఉండవలసిన విషయ మైతే దీనిని పాటించవలసిన అవసరంలేదు గాని Budget Session లో చాలాకాలము కూర్చోవలసి యుంటుంది. కనుక దీనినిగురించి తగు ఏర్పాట్లు చేయవలసి యుంటుందని నేను అను కొంటున్నాను. ఇక స్త్రీలకు మేము ప్రత్యేకమైన preferences మిమ్ము కోరము గాని అన్యాయం మాత్రం జరుగకుండా చూస్తారని అనుకొంటాను. మీరు ఎక్కువగా ఏపార్టీకి attach అయిన వారుకారు. ఇదివరకు Independent Member గా ఉండి ఇపుడు కాంగ్రెస్ Member గా వచ్చారు. చాలాకాలం ఏపార్టీకి చెందినటువంటి వారు కారు. అది మాకొక additional advantage. కాబట్టి మీరు నిష్పాక్షికంగా అందరికి తృప్తికరంగా ప్రవర్తిస్తారని నమ్ముచున్నాను. అంతేకాక, ఇది వరకు అధ్యక్షులుగా ఉన్నవారికి, ఎవరికి కూడ తీసిపోకుండా మీ పదవియొక్క గౌరవాన్ని గురించి మేమందరు గర్వించేలాగున చేస్తారని నేను గట్టిగా నమ్ముచున్నాను. శాసనసభయొక్క గౌరవము కాపాడవలసిన బాధ్యత సభ్యులమైన మామీదకూడ ఉన్నది. మాలో ఎట్టిలోపము లేకుండా, మేమంద రము కావలసినంత సహకారము ఇచ్చి మీకు తోడ్పడగలమని చెప్పుచూ, మీరు ఈశాసనసభకు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మరల మిమ్ము అభినందిస్తూ విరమిస్తున్నాను.

*Sri T. Veeraraghavulu :—Mr. Speaker, Sir, I consider myself singularly fortunate in my being allowed to congratulate you on your election as Speaker of this House. It is indeed an exalted

position you are occupying, Sir. As is quite well known to everybody here, this office not only carries with it honour and dignity, but also heavy responsibility. If I have chosen to speak in English, it is not that I can express myself much better in English than in Telugu, but it is for one reason that I might go beyond the line or over step the line of decency if I choose to speak in Telugu. That was my fear On this occasion, I would like to make one or two submissions. Mention has been made of healthy traditions established under the democratic forms of Govenment in several countries and my friend Mr P V R. Gajapathi Raju has been kind enough to refer to two types of traditions, one being that of British and the other of French. But I would say that we have not only to observe healthy traditions of other countries, but sometimes it is better if we build up our own traditions in our own way to suit the genius of our country. Sometimes decisions will have to be given on the spur of the moment. Sometimes decisions have to be based on the democratic type of traditions as in Britain. Sometimes there will have to be a happy combination of both the types.

Another submission I would like to make in this connection is that the Speaker has to play a role of dual part.

Mr. Speaker :—I regret to tell the House that as names of speakers are pouring in, speeches may be limited.

Sri T. Veeraraghavulu :—Sir, I congratulate you on your unanimous election and may I pray that you may have a successful tenure of office and earn admiration of all sections of this House.

Sri K. Venkataramanayya :—అధ్యక్షా, సోదర సభ్యులారా! ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత నూతనంగా జరిగినటువంటి ఎన్నికలలో నేడు ఇక్కడ ఉన్నటువంటివారు ప్రతినిధులుగా వచ్చారు. ఇప్పుడు 196 మంది సభ్యులతో ఈ శాసనసభ సమావేశమైంది. ఈ శాసనసభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారంటె అందరికి మీయందు భక్తి విశ్వాసములున్నవని చెప్పకతప్పదు. మీ ఏకగ్రీవ ఎన్నికే ఇందుకు తార్కాణము. అన్ని పార్టీలయొక్క, అందరి సభ్యులయొక్క హక్కులు నిర్విఘ్నంగా చెల్లేలాగున మీరు వాటిని రక్షిస్తారనే విశ్వాసముతో మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ముఖ్యంగా లాయరుగా ఉన్నటువంటి వారు అందులో బాగా practice గలిగినట్టివారు ఈ అధ్యక్షుని పదవికి తగినవారనే సంగతి అందరు ఒప్పుకోవలసియున్నది. ఈ శాసనసభలో ఎన్నో శాసనాలు చేయబడుతూ ఉంటాయి. ఈ శాసనాలు, బిల్లులు చర్చకువచ్చినప్పుడు, ఆ కార్యక్రమమంతా నిర్విఘ్నంగా నడిపించడంలోను Rules of order చెప్పడంలోను మొదలగు అన్ని విషయాలలోను లాయరుగా ఉన్నటువంటివారు ఎక్కువ తగివుంటారు. కాబట్టి లాయరుగావుండి ఎక్కువ పరిపాలనా దీక్షత, పార్లమెంటరీ అనుభవము కలిగివుండిన మీరు ఈ శాసనసభకు అధ్య

క్షులుగా ఉండుటకు ఒప్పుకొనుటయును, సభ్యులందరు మిమ్ము ఏకగ్రీవంగా ఎన్నుకొనుటయును, ఈ సభయొక్క గౌరవాన్ని చాలా హెచ్చుచేస్తున్నవి.

ఈ సందర్భంలో మీరు అన్ని పార్టీలవారికి ఎవరికి ఏలాటి అనుమానాలులేకుండా, నిష్పాక్షికంగా, నిరాఘాటంగా మీ అధికారాన్ని చెలాయిస్తారని, ఇందుకు సభ్యులందరు మీకు తగు సహకారం ఇవ్వగలరని, దేశంలో మన ఆంధ్రరాష్ట్ర శాసనసభయొక్క గౌరవము ఉన్నతస్థాయిని చెందుతుందని నమ్ముచున్నాము. మీరు ఈ పనులన్నీ నిర్విఘ్నంగా నిర్వహించడానికి భగవంతుడు మీకు ఆయురారోగ్యములను, బలమును ఇచ్చి కాపాడుగాక అని ప్రార్థిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri K. V. Vema Reddi —Mr. Speaker, Sir, I hope hon. Members of the House will bear with me when I speak in English At the outset, I associate myself with the hon. Members of this House in expressing my sense of joy on your unanimous election. Unanimous election is tangible proof of the confidence reposed in you. I need not dilate at length about the working of the parliamentary programme or about the duties imposed upon the Speaker. But I want to impress upon you one point. After all we achieved our freedom a few years ago and we had no traditions and conventions to carry on our democratic system of Government and we are following the foreign conventions and traditions. As Speaker, I hope you will build up new traditions in consonance with the spirit of the times because, I submit, Sir, that days are changing, times are changing and our conventions and traditions also must fit in with the spirit of the times. I must congratulate you once again on your unanimous election as Speaker. Though the position is not a bed of roses, it is associated with great responsibilities I am sure you, Sir, with your rich experience in the local board and as member of the Senate, will surely discharge the duties imposed upon you, developing healthy traditions and conventions in this House. Thank you, Sir.

Sri T. Jalayya:—అధ్యక్షా, ఈ రోజున మిమ్ములను మన ఆంధ్రరాష్ట్ర శాసనసభకు Speaker గా ఎన్నుకొన్నందులకు నేను చాలా సంతోషముతో మీకు నా అభివందనములను అందజేస్తున్నాను. శాసన సభాధ్యక్ష పదవికి మీకు పోటీలేకపోయినప్పటికి గూడా, పార్టీలో మా గుంటూరుజిల్లా అభ్యర్థి పోటీలో మీరు దిగ్విజయము పొందినందుకు మా గుంటూరివారి తరపున మిమ్ములను నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా నేను చెప్పేది యేమిటంటే, యీ సభలో ఇంగ్లీషు భాషరానివారు కొంత మంది సభ్యులు ఉన్నారు. కనుక at least agenda పైనా తెనుగుభాషలో పంపించి వారికి కావలసిన సదుపాయములను కలుగజేస్తారని తమకు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మీరు పరిపాలనానుభవము జాస్తిగా కలిగియున్నవారు. కనుక యీ శాసనసభలో ఏవిధమైన ఆవతవకలు లేకుండా, న్యాయమైన పద్ధతిలో సభ్యులయొక్క హక్కులకు భంగముకలుగకుండా మీరు

పరిష్కరిస్తారనిన్నీ, అందుకు మీకు భగవంతుడు తోడ్పడగలడని కోరుతున్నాను. మీరు యీ శాసనసభకు Speaker గా ఎన్నుకోబడినందులకు మరొక పర్యాయము నేను నా అభివందనములను అర్పించుచున్నాను.

* Sri M. R. Appa Rao.—అధ్యక్షా, బ్రిటిషు పార్లమెంటు సాంప్రదాయాలు గురించి గాని, ఇతర పార్లమెంటు సాంప్రదాయాలు గురించిగాని మీకు యీ సభలో చెప్పవలసినవారు ఎవరూ లేరు. అవసరంకూడా లేదు. క్రిందటిదఫా ఏవిషయములోనైనా క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు మీయొక్క సలహా కొంచెము హెచ్చు తగ్గుగా ఆ పాయింటును decide చేసే సలహాగా వుండేది. అంతేకాకుండా మాతో ఒకే హాస్టలులో ఒక సంవత్సరమునుంచి మీరు వుంటూవచ్చారు, హాస్టలులో సభ్యులకు ఉన్న ఇబ్బందులు అన్నియు మీకు బాగా తెలుసు. అవన్నీగూడా తొలగింపజేయడానికి మీరు సహాయపడుతారని నేను నమ్ముచున్నాను. ఇక్కడ ప్రతిపక్షసభ్యులు వారియొక్క హక్కులు కాపాడమని అంటున్నారు. కాని క్రిందటిదఫా మీరు చూచినట్లయితే మాకు ఏవిధమైన అవకాశము లేకుండా వుండేది. ఈసారి అయినను మా కాంగ్రెసుపార్టీలోని వారందరికి అయిదు నిమిషాలు, నాలుగు నిమిషాలుమాత్రమే కాకుండా rotation ప్రకారము, కనీసము 15 నిమిషాలైనా మాట్లాడడానికి సావకాశము యిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత, యీశాసనసభకు బిల్లులు వచ్చినప్పుడు వాటి నన్నింటికికూడా కమిటీలు వేసి, ఆ కమిటీలద్వారా సరియైన acts వచ్చేటట్లుగా చేయుటకు తోడ్పడుతారని నమ్ముతూ, మీరు యీ రాష్ట్రశాసనసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందులకు నా హృదయపూర్వకమైన అభివందనములను అర్పిస్తున్నాను.

*Sri Seerla Brahmayya —ఆదరణీయ అధ్యక్షా, శాసనసభాధ్యక్ష స్థానమునకు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయిన యీ శుభ సమయములో పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల తరఫున సోదరులు వాసిరెడ్డిగారు అభినందనలు తెలియపరచి నప్పటికినీ, వ్యక్తిగతంగా నేనుగూడా నా అభినందనలను తెలియపరచాలనే కుతూహలముతో నేను నిలబడ్డాను. మీరు సహృదయులు, సద్గుణములు కలవారని అందరికి తెలుసు. న్యాయవాదిగా పేరెన్నిక గలవారు, మండలాధ్యక్షులుగా పరిపాలనాధ్యక్షత కలిగియున్నవారు. శాసనసభ్యులుగా కూడా సర్వజనాదరణ పొందినవారు. అందుచేత మిమ్ములను గురించి నేను ఎక్కువగా ప్రసంగించనవసరము లేదు. యదార్థానికి "రిక్తస్సర్వో భవతి లఘుః పూర్ణతాగౌరవాయ" అని కాళిదాసు అన్నట్లు, సాధారణంగా ఏశక్తి సామర్థ్యాలు లేనివారు అయితే అందరిచేత చులకనగా చూడబడుతురు గాని, మీలో పూర్ణత్వం వుంది గనుక గౌరవింపబడ్డారనే సంపూర్ణ విశ్వాసము నాకు కలిగింది. అయితే ప్రతిపక్ష సభ్యులుకూడా యీశాసనసభాకార్య కలాపాలలో వారు ఏమాత్రం నొప్పి పొందకుండా నడుపుతారని వారికిగూడా మీమీద విశ్వాసము వున్నది. ఈవిధంగా మీరు నడుచుకునే శక్తి సామర్థ్యాలు మీకు ఆపరమేశ్వరుడు కలుగజేస్తారని విశ్వసిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

*Sri Sheik Moula Saheb:—అధ్యక్షా, ఈ శాసనసభలో మీరు సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందులకు మైనారిటీల తరఫున నేను మీకు నాధన్యవాదాలు అర్పించుచున్నాను. మీరు మైనరు సభ్యుల హక్కులనుకాపాడి యీశాసన సభలో జరిగే విషయములలోను,

రాబోవు చర్చల సందర్భములలోను న్యాయమును పాటించి మైనారటీలకు తండ్రిగా ఏర్పడుతారని మిమ్ములను ప్రార్థిస్తూ నేను విరమిస్తున్నాను.

Sri L. Lakshmana Das :—అధ్యక్షా, ఈనాడు మీరు మన ఆంధ్రరాష్ట్ర సభాధ్యక్ష స్థానమునకు ఏకగ్రీవంగా ఎన్నికైనందులకు మీకు నా ధన్యవాదాల నర్పిస్తున్నాను. మీరు సామాన్యమైన ఒక చిన్న రైతుకుటుంబములో పుట్టి యీనాడు శాసనసభా కార్యక్రమమును సక్రమంగా నిర్వర్తించగలరని పేరు ప్రఖ్యాతిగడించినందుకు రైతాంగము తరఫున నేను మిమ్ములను అభినందించుచున్నాను. రైతులే దేశాన్ని పరిపాలించాలనే గాంధీమహాత్ముని సిద్ధాంతం ప్రకారం మీరు యీ శాసనసభా కార్యక్రమమును మంచి ఆదర్శములతోను, మార్గదర్శకంగాను యితర రాష్ట్రాలకు చూపించెదరని నాకు సంపూర్ణమైన విశ్వాసంవున్నది. ఎందుకంటే, ఆనాడు మీరు శ్రీకాకుళం జిల్లా బోర్డుకు అధ్యక్షులుగా యున్నప్పుడు మీ పరిపాలనావిధానంలో అప్పుడు మీకు వ్యతిరేకంగా వున్న నాకు తక్కిన సభ్యులకు గూడా మంచి సౌకర్యం కలిగిస్తూ, అన్నివిధములా అందరియొక్క సానుభూతిని సంపాదించుకోగలిగారు. అదే విధంగా యీనాడుగూడా మీరు యీశాసనసభలో అందరికిగూడా సమానమైన గౌరవములు హక్కులు కాపాడుతారని సంపూర్ణమైన విశ్వాసమును కలిగియున్నాను. ముఖ్యంగా యీశాసనసభా అయిదేండ్లపాటు వుంటుంది గనుక మనము యిక్కడ కార్యక్రమము జరుపుకోవలసి వున్నది. యీనాడు మనకువున్న రాష్ట్రసభాభవనము చాలా చిన్నదిగావున్నందున, మనకువేరే ఒక Air conditioned భవనము ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాము. మన శాసనసభా కార్యక్రమము సక్రమంగా జరుపుకోగ లందులకు, రాబోయే బడ్జటు సమావేశంలోగానే Air Conditioned Hall ను శీఘ్రగతిని ఏర్పాటుచేయిస్తారని ఆశిస్తున్నాము. ఆభవనములో మంచి వాతావరణముతో సభా సాంప్రదాయాలు సక్రమంగా వుంటాయని ఆశిస్తూ, మరొకపర్యాయము మీకు నా అభివందనములను అర్పించుచూ శెలవు తీసుకుంటున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :—అధ్యక్షా, మిమ్ములను మన ఆంధ్రరాష్ట్ర శాసన సభాధ్యక్ష స్థానమునకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందులకు చాలామంది వుపన్యాసకులు అభినందించుచున్నారు. వారితోబాటు నేనుకూడా మిమ్ములను అభినందిస్తున్నాను. మీఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని సభ్యులందరు గూడా గుర్తించియుంటారని అనుకుంటున్నాను. ముఖ్యంగా మీఎన్నిక మేము బలపరచినందుకు ప్రతిపక్ష సభ్యులయొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత మీమీద యింకను ఎక్కువగా పెట్టామని మేము మీ దృష్టికి తెస్తున్నాము. ఇదివరలో మీరు గూడ మామూలు సభ్యులుగావుండి ప్రతిపక్షములోవుండివున్నారు. ఈ విషయము మీకుగూడా తెలుసు. గనుక ముఖ్యంగా Treasury Benches లో ఉన్నవారు మన సభ్యులందరిమీద ఒకవిధమైన steam rolling ఏవిధంగా చేస్తూవుంటారో మనమంతా అనుభవించాము, చూచాము కూడా. ఆరూల్సు మార్చవలసిన అవసరం వుందనే విషయం మీరుకూడా గుర్తించారు. అందువల్ల యీనాడు ఆవిషయాలు, పార్లమెంటరీ సాంప్రదాయాలు, వీటినన్నింటిని మీదృష్టికి తీసుకొని రావలసిన అవసరం మాత్రంలేదు. యిది సమయముకాదు గనుక యిప్పుడుకూడా మనము అనుభవిస్తూన్న రూల్సు ఎప్పుడో 1914 వ సంవత్సరమునకు పూర్వమో, మరెప్పుడో తయారు చేయబడిన రూల్సు. అవి యింతవరకు మార్చబడలేదు. అవి మార్చవలసిన సమయము

ఏర్పడ్డప్పుడు నేను, మీరూ కూడా ఒక కమిటీగా కూర్చున్నాము. కాని ఆపని పూర్తికాక పూర్వమే శాసనసభ రద్దుఅయింది. మరల శాసనసభ ఏర్పడ్డది, ఆపనికి మరల కూర్చుంటాము. శాసనసభ రద్దుకాకపోవచ్చు. ఆపని పూర్తిచేయవలసిన అవసరంకూడా వున్నది. ఇప్పుడువున్న రూల్సు అదేవిధంగా ఉంటే, Speaker గావున్న మీరు పనిచేయడం కూడా కష్టమే. ఇప్పుడువున్న రూల్సు మన శాసనసభా సాంప్రదాయాల కనుగుణంగా లేవు. ఇంతవరకు మనకు ప్రత్యేకముగా రూల్సు తయారుచేసుకొనలేదు. మద్రాసు ఎసెంబ్లీరూల్సునే అనుసరిస్తూ వచ్చాము. మద్రాసు ఎసెంబ్లీవారు కూడా వారికున్న రూల్సు మార్చుకున్నారు. అందువల్ల మనంకూడా కనీసము ఆ రూల్సు మార్చుకోవలసిన అవసరము ఎంతైనావుంది. అందువల్ల ఈరూల్సు మార్పువిషయములో మనము త్వరగా ఆపని పూర్తిచేయవలసిన అవసరమును మీదృష్టికి తీసుకొని వస్తున్నాను.

ముఖ్యంగా యింకోవిషయం మీదృష్టికి తీసుకురావడం సమంజసం అనుకుంటాను. ప్రతిపక్షంలోవుండే మేము యిదివరలో ప్రభుత్వం ఎంత సంఖ్యాబలంకలిగి ఉండినదో అంతబలం కలిగి ఉండినాము కాబట్టి ప్రభుత్వం మాపై ఎంతదాడి చేసినప్పటికీ ప్రతిఘటించాము. కాని నేడు ప్రభుత్వపక్షం ఎంతోపెద్దదిగా తయారైనది. అందుచేత మాపైని స్వారిచేస్తే ప్రతిపక్షసభ్యుల హక్కులను మీరు కాపాడవలసియుంటుంది. ప్రతిపక్షానికి కివ్వవలసిన మర్యాద మీకు తెలియనిదికాదు. ప్రభుత్వదృష్టికి అనేకవిషయాలు తీసుకురావడానికి ఎక్కువ అవకాశాలు ఇవ్వవలసి యుంటుంది. బిల్లు ప్రతిపాదించడంలో తీర్మానాలు ప్రతిపాదించడంలో ప్రతిపక్షానికి చాలా తక్కువ అవకాశాలున్న విషయం మీకు తెలిసినదే, అందుచేత ప్రతిపక్షానికి ఎక్కువ అవకాశాలు యిచ్చిననాడే సరైన ప్రతిపక్షంగా వ్యవహరించి ప్రజల కోర్కెలను తీర్చడానికి అవకాశం మీదృష్టికి తీసుకురావడం అవసరం. అందువల్ల మీరు యీవిషయాలను పాటిస్తే ప్రతిపక్షం ముఖ్యంగా ఎక్కువ హక్కులను కాపాడుతూ సభామర్యాద రక్షించడానికి వీలవుతుంది. తరువాత యింకోవిషయం చెప్పిముగిస్తా. ఈనాడు మన శాసనసభ కార్యక్రమం నెరవేర్చడంలో మనమిత్రులు వాకవుట్లు విషయం చెప్పారు. వాకవుట్లు అవసరంగా రాకుండాచేయడం ప్రభుత్వంమీద ఆధారపడి వుంటుంది. అందుచేత అవసరంగా వాకవుటు విషయాన్ని తీసుకుని దానిమీద suspension చేయడం సరైనది కాదని ప్రజల హక్కులను కాపాడ్డానికి ప్రభుత్వం సరిగా వ్యవహరిస్తే వాకవుట్లు తగ్గుతాయని యీ విషయాలను దృష్టిలో పెట్టుకుని రూలింగ్సు యిమ్మని ప్రార్థిస్తూ మరొకసారి మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*Sri V. Kurmayya:—అధ్యక్షా, ఈశాసనసభకు తమరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నిక కాబడినందుకు తమకు నాధన్యవాదాలర్పిస్తున్నాను మన సభ్యులంతా కూడా సాంప్రదాయాల గురించి మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రం చాలా పెద్దచరిత్ర గలది. ఆంధ్రరాజులు మనదేశమును పరిపాలన చేసినవారు. కళింగవరకు వ్యాపించారని చరిత్ర చెబుతున్నది. ఈ సమయంలో వెనుకబడినటువంటి జిల్లాకు చెందిన చిన్నరైతు కుటుంబంలో పుట్టినప్పటికీ న్యాయవాది పట్టా తీసుకుని రాజకీయాల్లో అనుభవం సంపాదించి యింతగొప్ప పదవికి రావడం ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ అదృష్టమని అనుకుంటున్నాను. గత శాసనసభలో అధ్యక్షులు 13 నెలలే వుండటంచేత చరిత్రలో ఆయన సంప్రదాయాలు కలుగచేసేటటువంటి సమయం రాలేదు. ఇప్పుడు తమకు అవకాశం వచ్చింది. కాబట్టి శాసనసభలో conventions కు అనుకూలంగా

రాజ్యాంగ చట్టానికి అనుకూలంగా లోబడి చేయవలసిన బాధ్యత తమపైవున్నది. స్వాతంత్రం వచ్చిన తరువాత గత మద్రాసు శాసనసభలో, అక్కడ శివషణ్ముగం పిళ్లెగారు అధ్యక్షులుగా ఇంగ్లీషు సాంప్రదాయాలు పూర్తిగా తీసుకోకుండా మన సంప్రదాయానికి అనుగుణంగా శాసనసభ చరిత్ర సృష్టించిన సంగతి మనకు తెలుసు, గనుక తమరుకూడా పార్లమెంటరీ సాంప్రదాయాలకు అనుకూలంగా నిష్పాక్షికంగా చరిత్రలో ఆంధ్రరాష్ట్ర శాసనసభ సాంప్రదాయాలు ముందు తరాలవారు అనుసరించే పద్ధతిలో చేయాలని, తమకు భగవంతుడు ఆయురారోగ్యాలు యివ్వవలెనని కోరుతూ మరల యింకొకసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

Sri S. Vemayya:—అధ్యక్షా, ఈ రోజున మీరు ఏకగ్రీవంగా అధ్యక్షస్థానాన్ని అలంకరించినందుకు ప్రతిపక్షం తరపున నేను మిమ్ములను అభినందిస్తున్నాను. అయితే మద్రాసులోను గత ఆంధ్రరాష్ట్ర శాసనసభలోను మీకు అనుభవం వున్నది. స్థానికంగా ఎక్కువ అనుభవంవున్నది. దాన్ని పురస్కరించుకొని మీరు యితర విదేశసాంప్రదాయం అనే దృక్పథం పెట్టుకోక కొత్తసాంప్రదాయాలు చూపెట్టి దానిని యితరులకు ఆదర్శప్రాయంగా చూపెదరని ఆశిస్తున్నాను. ఇక్కడ ముఖ్యంగా ప్రతిపక్షానికి మీరు గొడుగుపీడిగా వుండి వారి హక్కులను గూడ రక్షిస్తారని నమ్ముతూ తిరిగి మిమ్ములను అభినందిస్తూ విరమిస్తున్నాను.

*Sri Pasagada Suryanarayana:—అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా యీ పదవికి ఎన్నికయినందులకు నా కృతజ్ఞతాభివందనములు మీరు గత 2 శాసనసభల ఎలక్షన్లలోనూ వుత్తీర్ణులై ప్రజాసేవ చేస్తూ న్యాయవాద వృత్తిలో వుండిన కారణంచేత అందరికీ న్యాయంగా వుండేటట్లు చేయవలసినదని మిమ్ములను కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*Sri Pappuri Ramacharlu:—అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయినందుకు సంతోషం వెల్లడిస్తున్నాను. ఎప్పుడయితే తమపేరు అధ్యక్షులుగా వుండడానికి సూచింపబడినదో అప్పుడే తాము గెలుస్తారనే టటువంటి భావం నాకు కలిగింది. ఎందుచేత ననగా వారిపేరు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర అన్న పేరు అన్నివిధాల బలంకల పేరు. దుర్బలపదం ఇందులో ఒక్కటీలేదు. పేరుబలాలు బాగావున్నాయి కనుక తప్పకుండా గెలుస్తారని అనుకున్నాను. రెండోది సింహం సభలోవుండడం కష్టమేమో అనుకున్నాను. కాని లక్ష్మీప్రక్కనేవున్నది కాబట్టి పరవాలేదు. ఈవిధంగా తమ నామధేయమే అధ్యక్షపదవి కలిగించే సంపద కలిగివున్నది. తమరు మా రాయలసీమకు 900 మైళ్లదూరంలో వుంటున్నందువల్ల తమకు యిక్కడి భాషవిషయంలో భేదాలు కనుబడవచ్చు. కాబట్టి తాము మాయొక్క భాషను చక్కగా తెలిసికోవడానికి మాప్రదేశంలో సంచారంచేసి భాషాభేదాలను గుర్తింపవలెనని సలహా యిస్తున్నాను. హైకోర్టులో జడ్జీలకు నిద్రపోవడం అలవాటు— కోర్టులో ఒకప్లీడరు తన గుమాస్తా నిద్రపోతుంటే 'నువ్వేమన్నా హైకోర్టుజడ్జివా నిద్రపోవడానికి' అని మందలించాడట. హైకోర్టు జడ్జీలకు శాసనసభలో స్పీకరులకు వుండేటటువంటి బాధ్యత కొంచంవిద్ర. వాస్తవానికి శాసనసభలో వుపన్యాసకులు మాట్లాడితే చాలా విషయాలలో [illegible] చర్వణం వుండడం సహజము. ఆ చర్వితచర్వణ విషయాలు వింటే నిద్రరావడం [illegible] జమే. కాబట్టి తమరు ఇట్టి నిద్రాతంద్రలకు లోనుకాకుండా చక్కగా వుపన్యాసకులు [illegible] తాము శాస్త్రులు మెళకువతో నిద్రపోవాలని ప్రార్థిస్తున్నాను. [illegible]

(Sri Pappuri Ramacharlu) [23rd April, 1955

డిప్యూటీ స్పీకరుగారు వుంటారు కాబట్టి వారికి స్థానమునిచ్చి తాము విశ్రాంతితీసుకుంటే మరీబాగు. అధ్యక్షులవారిని రాయలసీమ తరపున అభినందిస్తు నేను మాట్లాడిన దానిలో ఏమైన దోషముంటే క్షమించవలసిందని కోరుతూతున్నాను.

*Sri Pragada Kotayya:—అధ్యక్షా, మీ రీసభకు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైన యీసందర్భములో మీకు నా అభివందనాలు తెలియజేస్తున్నాను. నేను ఒకటి రెండు విషయాలు మాత్రము మీదృష్టికి తీసుకరావడము కోసము నిలబడ్డాను. నూతన సాంప్రదాయాలు నెలకొల్పవలసిందనే మాట చాల తరచుగా వినబడుతూ వుంది. నూతనము అన్నపుడు చెడ్డకూడ ఒక నూతనము కావచ్చును. అందువల్ల మనసాంస్కృతికి అనుగుణముగా వుండే న్యాయాన్ని నిలబెట్టడానికి న్యాయమైన సాంప్రదాయము నిర్ణయించడానికి మీరు తోడ్పడుతారని మాత్రమే నేను ఆశిస్తున్నాను. పోతే మరొకవిషయము. గత శాసనసభలోవున్నది 140 మంది సభ్యులు. అప్పటి బలాబలాలు మీకు తెలుసు. ఇప్పుడు యీశాసనసభ కార్యక్రమ నిర్ణ[illegible]న్ని బట్టి చూస్తే సభ్యులు తమ అభిప్రాయాలను ప్రకటించడానికి అవకాశము లభించేటట్లు లేదు. ఇది బహుశా యీపార్లమెంటరీ సాంప్రదాయములోవున్న ప్రధానమైన లోపము కావచ్చును. 140 మంది శాసనసభ్యులు వున్నపుడు గవర్నర్ అడ్రెస్‌మీద చర్చించడానికి మూడురోజులు కేటాయిస్తే యీరోజు 196 మంది శాసనసభ్యులువున్నా కూడ మూడురోజులే కేటాయించారు. దీనినిబట్టి చూస్తే వెనుకటికంటె సభ్యులకు అవకాశాలు ఇంక తగ్గించబడుతున్నాయ విస్పష్టముగా కనబడుతుంది. అందువల్ల శాసనసభ్యులు అన్నివిషయాలమీద మాట్లాడడానికి అవకాశము లేకపోతుంది. ప్రశ్నలు వాటికి సమాదానాలు వారివారి నియోజక వర్గాలలోని ప్రజలకు అందజేయాలని ప్రయత్నిస్తుంటారు. ఇంతకుమునుపు ప్రశ్నలకు సమాధానము చెప్పవలసివుంటే 10 ప్రశ్నలకుకూడ సమాధానము జరిగేదికాదు. అందువల్ల ఒకఘంటను 1½ ఘంటకు పెంచడానికి అవకాశమున్నదేమో మీరు ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరమున్నది. ప్రభుత్వము ప్రశ్నలకు సమాధానము ఇవ్వకుండా తప్పించుకునే ధోరణిలో వుంటుంది. సరియైన సమాధానము యిప్పించే విధానానికి మీరు తోడ్పడవలసిందని కోరుతూ మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసికుంటున్నాను.

Sri T. Lakshminarayana Reddi:—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిన తర్వాత తొలిసారిగా జరిగిన యీఎన్నికలద్వారా ఏర్పడిన యీగొప్ప శాసనసభకు తాము ఏకగ్రీవముగా ఎన్నికకావడము చాల గొప్పవిషయము. అందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఐతే ప్రతిపక్షనాయకులు శ్రీ పి. వి. జి. రాజుగారు మాట్లాడుచు precedents వున్నా అవసరమైతే ప్రత్యేకంగా Precedents create చేయమని చెప్పారు. మనము precedents వున్నంతవరకు వాటిని పాటించి లేనిచోట మాత్రమే దానిని create చేయవలసిందని మీకు విన్నవించుకుంటూ మరొకసారి మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసికుంటున్నాను.

*Sri S. Narayanappa:—అధ్యక్షా, మీరు యీనాడు యీపవిత్రమైన బాధ్యతతో కూడిన స్థానానికి అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నందున ముఖ్యముగా వెనుకబడిన [illegible]తరపున మిమ్ములను అభినందిస్తున్నాను. మీరన్నింటిలోను అర్హతకలిగినవారు కాబట్టి [illegible] యీస్థానానికి తాము రాగలిగినారు. ఇప్పుడు నూతనముగా ఎన్నుకోనబడిన సభ్యుల సంఖ్య 196 మంది. ప్రతిపక్షంవారు తమకు పోటీచేసేటంతటి సంఖ్యా బలములేదనో లేక యితర

అవకాశాలు లేకనో వారు విరమించుకొన్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ ఏకగ్రీవముగా జరిగిన ఈ ఎన్నికను గురించి హర్షిస్తున్నాను. ఇక సాంప్రదాయాలను గురించి అనుభవజ్ఞులైన నాయకులు చెప్పారు. వాటిని సురక్షితముచేస్తూ సభ్యుల హక్కులను ఇక్కడ శాసనసభలోను బయటను అన్నివిధాల రక్షిస్తూ ఆంధ్రలో యీనాటి దారిద్ర్యము నిరుద్యోగ రోగనివారణకు సంబంధించిన సమస్యలను నివారించడానికి శాసనాలను ఉత్పన్నముచేసి ప్రజానీకములో సర్వవిధాల సర్వత్ర హర్షించే విధముగ ఈ ఆంధ్రరాష్ట్ర శాసనసభ అతి ఉత్తమమైన నిర్ణయాలను చేస్తూ నూతన ఉత్సాహము నూతన ఉత్తేజము శాసనసభ్యులలో కలుగజేస్తారని నేను ఆశిస్తున్నాను. తర్వాత ఆంధ్రరాష్ట్రము పొందవలసినటువంటి లాభాలను జరుగవలసిన విధానాలను దృష్టిలో వుంచుకొని రాష్ట్రము పాడిపంటలతో సస్యశ్యామలముగా తులతూగడానికి తోడ్పడుతారని మరొక తూరి తాము ఏకగ్రీవముగా యీశాసనసభకు ఎన్నికైనందుకు అభినందిస్తూ యీఅవకాశము యిచ్చినందుకు నాకృతజ్ఞత తెలియజేస్తున్నాను.

Sri M. Rangayya:—అధ్యక్షా, మీరు ఈనాడు ఈసభకు ఏకగ్రీవంగా ఎన్నికకావడం మేము అందరం సంతోషించే విషయం. ప్రజాహిత జీవితంలో మీకున్న అనుభవాన్ని ఎరిగినవారెవరూ మీ ఎన్నిక గురించి సంతోషించకుండా వుండరని నావిశ్వాసం. సభాగౌరవాన్ని, సాంప్రదాయాన్ని మీరు చక్కగా కాపాడగలరని మావిశ్వాసం. సాంప్రదాయాల విషయంలో మీరు ఏసాంప్రదాయాలను అనుసరించినా అవి ధర్మబద్ధమైనవిగా భారతీయ సంస్కృతికి అనుగుణమైనవిగా వుండాలని మాకోరిక. సభాకార్యక్రమాన్ని చక్కగా ప్రశాంతంగా సమదృష్టితో మీరు నిర్వహించగలరని, అందుకు తగిన సమర్థతకలవారని మావిశ్వాసం. కనుక మిమ్ములను తిరిగి ఒకసారి హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Ayyapu Reddi:—అధ్యక్షా, తమరు అధ్యక్షతవహించిన ఈ సభాభవనం నాకు చాలా పురాతనంగా పరిచయం కలది. ఇది జిల్లా జడ్జి - సెషన్సుకోర్టు భవనం అని అందరికి తెలిసిన విషయమే. ఇక్కడ గత ఎనిమిది సంవత్సరాలుగా practice చేస్తూవచ్చాను. శాసనసభ వచ్చిన 15 మాసాలుగా శాసనసభా కార్యక్రమం చూసే కుతూహలంతో ప్రేక్షకునిగా కూడా galleryలో కూర్చునేవాణ్ణి ఆసందర్భములలో తమరు ఇచ్చిన చక్కని ఉపన్యాసాలు చాలా విజ్ఞానవంతములై వుండెడివి. తమరు United Congress Legislature Party పక్షముగా శాసనసభలో, పార్టీసమావేశాల్లో చర్చలలో, ఇతర debates లో సరియైన పథానికి తీసుకుపోగలరని తమరిని ఆదర్శ ప్రాయంగా పెట్టుకోవచ్చునని ఆశించాము. తమరు నిష్పాక్షికులుగా శాసనసభ అధ్యక్షులుగా వుండి పార్టీకి అతీతంగా అయిపోయినందువల్ల పార్టీ క్షేమదృష్ట్యా కొంతవిచారం వెలిబుచ్చక తప్పదు. అయినా ఒకవిషయం కొంతవరకు సంతోషం కలుగుతోంది. ఇక్కడవున్న శాసనసభ్యులలో చాలామంది దురంధరులు, యోధులు వున్నారు. నావలె క్రొత్తగా ప్రవేశించిన యువకులు కూడా వున్నారు. మేము back benches లో కూర్చుని మాభావాలు వెలిబుచ్చాలని కుతూహలపడుతూ వుంటాము. అటువంటి వారికికూడా మీరు అవకాశం ఇవ్వడమే కాకుండా, సరియైన ప్రోత్సాహాన్ని ఇస్తారని ఆశిస్తున్నాము. [illegible] అయినందువల్ల తమరిని Your Honour అని నేను ఎప్పుడైన address [illegible] అని కోరుతూ అభివందనములతో విరమిస్తున్నాను.

محبوب علیخان ایم ایل اے -

محترم صدر ! معزز حضرات کے ایوان میں مسرت کی لہر دوڑ گئی چونکہ بالاتفاق رائے سے آپنے کرسی کو زینت بخشی۔ اکثر اراکینِ دیوان یہ کہہ رہے ہیں کہ آپ صدر ہیں کسی بل کسی امینڈمنٹ کو نظر انداز تو نہیں کرینگے۔ میرا خیال ہے کہ خود سمجھدار ہیں۔ اقلیت کو ضرور سہولت دینگے۔ اور سابق کے اراکین تو سب کچھ حاصل کر چکے تھے نئے ممبرانِ ایوان کو ہر کمیٹی میں شریک کرینگے انہیں ہر بات کی سہولت دینگے۔ میں دلی مبارکباد دیتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں۔ خدا حافظ !

محبوب علیخان

*Sri B. Appalaswamy:—సభాధ్యక్షా, మీరు శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం మాకు ఆనందకరం. గత శాసనసభలో మంచి మంచి గడ్డుసమస్యలు వచ్చినపుడు మీరు, విశ్వనాథంగారు ఇచ్చిన సలహాలు పాటించబట్టే శాసనసభా వ్యవహారాలు చల్లగా జరిగాయి. మీరు సభాకార్యకలాపాన్ని సక్రమంగా నిర్వర్తిస్తారని మేము గుర్తిస్తున్నాము. ఈ శాసనసభలో ఉన్న 196 మందిలో 100 మందివరకు క్రొత్తవారు వుండవచ్చును. వారికి ప్రశ్నలు వేయడానికి ఉపన్యసించడానికి అవకాశంలేక పోవచ్చును. వారికి తగు సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. తమ ఆయురారోగ్యములకు భగవంతుని ప్రార్థిస్తూ, మిమ్ములను అభినందిస్తు విరమిస్తున్నాను.

* Sri P. Bapayya:—అధ్యక్ష మహాశయా, మీరు ఏకగ్రీవంగా అధ్యక్ష స్థానానికి ఎన్నిక అయినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా, ఈపదవి ఎంత గొప్పదైనా మీరు మహాత్యాగం చేసారని చెప్పడానికి సందేహంలేదు స్వయంగా తెలియకపోయినా మిత్రులవల్ల మీరు పెద్ద సంపాదనగల లాయరు అని విన్నాను. కాబట్టి, పెద్దత్యాగమే చేసారని చెప్పడంలో సందేహంలేదు. ఇక్కడకు వచ్చినసభ్యులలో చాలామంది శాసనసభా అనుభవం

లేనివారు వున్నారు. చాలామంది కేవలం గ్రామాలనుంచి, నేరుగా ఎన్నుకోబడి వచ్చినవారున్నారు. Rules ఇంగ్లీషులో వున్నాయి. తెలియక లోపాలు జరుగవచ్చు. అట్టి లోపాలు మీదృష్టికి తెచ్చినపుడు వాటినే క్షమించి అందరినీసమానంగా చూస్తూ అటువంటి వారిని అనుభవజ్ఞులుగా చేస్తారనికూడా నమ్ముతున్నాను. మిమ్ములను మరొకసారి పశ్చిమ కృష్ణాజిల్లా ప్రజాపీఠం తరఫున అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri N. Venkataramaiya.—అధ్యక్షా, తమరు శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మిగిలిన సోదరసభ్యుల తోపాటు నేనుకూడా నా సంతోషాన్ని నా అభివందనాలు తెలుపుతున్నాను. ఈ అధ్యక్షపదవి చాలా గౌరవమైనదనే సంగతి అంతా చెబుతున్నారు. అది విదితమే. అయితే ఈ పదవి పూలపానుపు మాత్రంకాదు.

ఇందులో అధ్యక్షునికి ఉన్న గౌరవము, హక్కులకంటె బాధ్యతలే ఎక్కువగా కనువడుతూ ఉంటాయి. ఇంగ్లీషు శాసనసభ మాదిరిగా మనసభలు కేవలం సాంప్రదాయాలమీద ఆధారపడి నడపవలసింది గాని నడుస్తున్నట్టివిగాని మాత్రంకావు. మనకు వ్రాతపూర్వకంగా ఉన్న రాజ్యాంగం ఉన్నది. రాజ్యాంగములో నిబంధనలు ఉన్నవి. దానికి దరిమిలా మనకు Rules of Procedure లో కొన్ని నిబంధనలుకూడ ఉన్నవి. ఇప్పుడు ఈశాసనసభలో సభ్యులయొక్క హక్కులను రక్షించడం సభాధ్యక్షుల వారికి ఎంత అవసరమో సభ్యులు గ్రహించవచ్చును. ఇప్పుడు మన మిత్రులు పేటా బాపయ్యగారు మనవిచేసినట్లు, ఇక్కడ సభ్యులలో కొందరికి ఇంగ్లీషువచ్చును, కొందరికి ఇంగ్లీషురాదు, తెలుగేవచ్చును. కాని మనకు ఈ నిబంధనావళి యావత్తు ఇంగ్లీషులోనే యున్నది. తెలుగులోలేదు. అందువల్ల ఇంగ్లీషురాని వారికి అది అర్థంకాకపోవచ్చు. దానికితోడు, ఈచట్టాలకు, రూల్సుకు interpretation చేయాలంటె వాటికి అర్థంచెప్పడంలో అనేకవిషయాలలో లాయర్లు, జడ్జీలుకూడ ఒకసారి తికమకలు పడుతూఉంటారు. అటువంటపుడు సామాన్య చదువుతోటి వచ్చినటువంటి శాసనసభ్యులకు ఈ రాజ్యాంగంలోని నిబంధనలన్నీ తెలుసుకొని ఉండడానికి అవకాశం ఉండదు. కనుక సహజంగా శాసనసభ్యులు రాజ్యాంగంలోలేని హక్కులను గూడ ఒక్కొక్కసారి exercise చేయాలని చూస్తూ ఉంటారు. తమరు సుప్రసిద్ధ అరితేరిన న్యాయవాదులు గనుక చట్టమంటే ఏమిటో రాజ్యాంగంలో ఏఏ నిబంధనలు ఏవిధంగా ఉన్నాయో తమకు బాగాతెలుసును, కనుక శాసనసభ్యులు రాజ్యాంగంలోలేని హక్కులు కావాలన్నప్పుడు, తమరు రాజ్యాంగ చట్టమునసుసరించి, అటువంటి వాటిని త్రోసివేయక తప్పదు. దరిమిలా, ఈ అధ్యక్షపదవి నిర్వహించడంలో ఇంకా అనేక కష్టాలున్నవి. ఈ శాసనసభలో ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులయొక్క హక్కులను విశేషించి అధ్యక్షుడు కాపాడుతూ ఉండవలసిన ఒక ధర్మమున్నది. ఇది తమకు కూడ విదితమే. వెనుకటి శాసనసభలోకూడ తమరు ఉండినారు. అప్పుడు ప్రతిపక్షము అంటే నిజంగా ప్రతిపక్షముగా ఉండేది కాదు. Party-in-power, అనగా గవర్నమెంటు పార్టీకంటె ప్రతిపక్షమే ఒక్కొక్కసారి ఎక్కువసంఖ్యగా ఉంటూఉండేది. అటువంటి క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు కూడ, అధ్యక్షపదవి నలంకరించిన తమకు వీలైనంతవరకు Constitution ను అనుసరించి పోవలసి యుంటుంది. నిబంధనావళి కూడ యున్నది. ఈ నిబంధనావళి, Constitution ఎక్కడైతే silent గా ఉంటాయో, అంటే అందులో provision లేనప్పుడు commonsense ను బట్టి పోవలసియుంటుంది. ఇటువంటి, కష్టాలన్నీ ఎదుర్కొన

వలసి యుంటుంది. కాని తమరు సుప్రసిద్ధ న్యాయవాదులు గనుకను, స్థానికసంస్థలలో పరిపాలనా నుభవము గలవారు గనుకను, శాసనసభ్యులందరిని తృప్తిపరచగలరని నమ్ముచున్నాము. ఈ గురుతరబాధ్యత మీపైనుంచి, మిమ్ములను ఈ అధ్యక్షతపదవికి శాసనసభవారు ఎన్నుకొన్నారు. మీగురుతర బాధ్యతను జయప్రదముగా నిర్వహించునట్లు భగవంతుడు తమకు తగిన బలమును ఆయుస్సును ఇచ్చుగాక యని ప్రార్థిస్తూ మరల ఒకసారి, ఈ అధ్యక్షపదవికి ఎన్నుకొనబడి నందుకు మిమ్ము అభినందిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

MR. SPEAKER :—ఒకవిషయం మనవి చేయదలచాను ఇప్పుడు 12-48 నిమిషములైనది. మాట్లాడదలచిన గౌరవసభ్యులు ఇంకా చాలామంది ఉన్నారు. కనుక మధ్యాహ్న విరామము లేకుండా, 1-30 గంటకైనా ఈసభ ముగించేందుకు గౌరవసభ్యులు తగిన సహకారము ఇస్తారని ఆశిస్తున్నాను. అనగా, ఉపన్యాసాలు కాస్త తక్కువగాచేసి ఈసభ 1-30 గంటకైనా ముగించేటట్లు చేసుకొందామని నా అభిమతము. అభినందన ఉపన్యాసాలను తగ్గించమని కోరడం సముచితము కాదేమోననే అనుమానము ఉన్నప్పటికిని, సాహసించి మీతో మనవిచేస్తున్నాను. కనుక ఇకముందు మాట్లాడేసభ్యులు 2 నిముషములకంటె ఎక్కువ తీసుకోకుండా మాట్లాడవలెనని నాకోరిక.

* Sri P. Venkatasubbayya:—అధ్యక్ష మహాశయా, మీరు ఏకగ్రీవంగా ఈ శాసనసభకు ఎన్నుకోబడినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఈ సందర్భమున ఒక ముఖ్యమైన విషయమును మీదృష్టికి తీసుకు రాదలచాను. శాసనసభ్యులుగా ఉన్నటువంటివారు, తమతమ నియోజక వర్గములలో ఉండేటటువంటి లోటుపాట్లను ప్రభుత్వదృష్టికి తీసుకరావడానికి అనుకూలమైనటువంటి సమయం ప్రశ్నల కాలము. అది ఒక గంటమాత్రమే కేటాయింప బడినది. ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు ఈ ప్రశ్నలకాలము 1½ గంటలకు పెంచితే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎందుకనగా, సభ్యులనుండి అనేక ప్రశ్నపరంపరలు వస్తూఉంటాయి. వాటినిగురించి statements ప్రతిపాదిస్తున్నాయనిన్నీ, సలహా యిస్తున్నా యనిన్నీ లేకపోతే అవి rules కు విరుద్ధంగా ఉన్నాయనిన్నీ ఈ విధముగా చాలా వాటిని స్పీకరు కొట్టివేస్తూ వుంటారు. సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకొని రాదలచిన అటువంటి ముఖ్యమైన విషయములలో సభ్యులయొక్క అభిప్రాయములను కనుక్కోవడం న్యాయమైనది గనుక వాటిని త్రోసిపుచ్చకుండా అన్నిటిని తీసుకొని అవసరమైతే, సవరించి వాటికి జవాబులు వచ్చేటట్లు చేయవలసిందని, సాధ్యమైతే ప్రశ్నలకాలముకూడ పొడిగించవలసిందని కూడ మనవిచేసు కొంటూ మీరు ఏకగ్రీవముగా ఈ సభాధ్యక్షపదవికి ఎన్నుకోబడినందుకు మీకు మరొకసారి అభినందనలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

Sri B.G.M.A. Narasinga Rao:—అధ్యక్షా, మీరు ఏకగ్రీవముగా ఈ శాసన సభకు స్పీకరుగా ఎన్నుకొనబడినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. విశాఖజిల్లా శాసన సభ్యుల తరఫునను శాస్త్రములోవున్న జాతీయ కార్మికుల తరఫునను కూడ మిమ్ము అభినం దిస్తున్నాను. నేటి శాసనసభకు మాకోటి అనుభవంలేని శాసనసభ్యులు చాలామంది ఎన్నికైనారు వారికందరికి తగిన ఇవ్వడము, సక్రమంగా కార్యక్రమం నిర్వహింప చేయడం అనేటటువంటి పెద్ద గురుతర బాధ్యత మీపైనున్నది. అంతేకాకుండా మద్రాసు అసెంబ్లీ దగ్గరనుండి తీసుక

వచ్చిన Rules of Procedure ఇక్కడకూడ ఇప్పటివరకు అనుసరిస్తున్నాము. ఇప్పటి వరకు కూడ అందులో మనము ఏమి మార్పుచేయలేదు. కాలమాన పరిస్థితులను బట్టి మన ఆంధ్ర శాసనసభకు అనుగుణ్యంగా మనము ఆ Rules లో మార్పులు చేయవలసి యున్నవి. అంతే కాకుండా, అనేకవిషయాలలో మనము చాలా ముందడుగు వేయవలసి యున్నది. చాలా విషయాలతో సభ్యులువేసే ప్రశ్నలకు ప్రభుత్వం వద్దనుండి సక్రమంగా జవాబులు వచ్చేటట్లు చేసి సభ్యులందరికి అన్నివిధాలా మీరు సహాయంచేస్తారని, మీకాలంలో ఈ ఆంధ్రశాసన సభయొక్క గౌరవప్రతిష్ఠలు ఎంతో ఉన్నతస్థాయికి వస్తాయని, ఆంధ్ర శాసనసభయొక్క గౌరవము యావద్భారత దేశములో ఉన్నతస్థాయిని పొందుతుందని, ఈ కార్యకలాపమంతయు మీ అధ్వర్యాన జరుగగలదని ఆశిస్తూ మీరు ఏకగ్రీవంగా ఈ అధ్యక్షపదవికి ఎన్నికోబడినందుకు మిమ్ములను మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Namburi Srinivasa Rao:—అధ్యక్షా, పలువురు సభ్యులు మిమ్ము అభినందించిన పిదప మరల నేను వేరుగా ఈ సమయమును దుర్వినియోగపరచడం ఇష్టం లేకపోయినప్పటికి, ఇదివరకు సభ్యులు చెప్పినట్లు చాలామందిమి ఈ సభకు నూతనసభ్యులుగా వచ్చాము. గనుక ఈశాసనసభకు తమరు అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి ఈ సమయమున తొలిసారిగా మిమ్ము అభినందింప కోరుచున్నాము. మాకు ఇటువంటి సదవకాశమును కలుగజేసినందులకు మిమ్ము ప్రత్యేకముగా అభినందిస్తూ ఉన్నాము. ఈ సందర్భంలో ప్రభుత్వానికి రొక్కము తక్కువగా వుండినప్పటికీ, ఈశాసన సభాభవనమునకు air condition ఏర్పాట్లు చేయవలసిందని చెప్పారు. ప్రభుత్వమునకు రొక్కము ఎంతతక్కువగా ఉండినప్పటికీ air condition ఏర్పాట్లు చేసినా, చేయకపోయినా ఇది మన రాష్ట్రమున కంతటికి చాలా ప్రధానమైనటువంటి పట్టణము కాబట్టి ప్రభుత్వమువారు, మీరు కలిసి, ఉన్న రొక్కములోనే దీనికి కావలసినంత కళాకాంతులు కలిగేలాగున చేయవలసిందని మనవిచేస్తున్నాను.

రెండవది లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ గాంధీమహాత్ముడు రైతులకే రక్షణ కావాలని కోరారు గనుక రైతులకు అటువంటి స్వరాజ్యము కలిగించే శాసనాలు చేయాలని కోరారు. కాని రైతులతోపాటు వ్యవసాయ కూలీలు కూడ ఉన్నారనే విషయాన్ని మనవిచేస్తున్నాను. అటువంటి వ్యవసాయకూలీలకు, రైతులకు సక్రమమైన చట్టాలు కలిగినప్పుడు, ప్రశ్నలు ఎక్కువగా వేయనవసరముండదు. కనుక 1½ గంట కాలము ప్రశ్నలకై వినియోగింప నవసరంలేదని అనుకొంటాను. తరువాత స్థానికసంస్థల విషయములలో, ప్రభుత్వములో ఉండేటటువంటి శాఖలవారు, వారియొక్క నిర్వహణ కార్యక్రమాలకు వారు చేస్తున్నటువంటి విలంబన తగ్గిస్తే ఈ ప్రశ్నలకై ఎక్కువ కాలహరణం చేయవలసిన అవసరముండదని కూడ తమకు మనవి చేస్తున్నాను.

ఇక మూడవవిషయం వున్నది. మీరు నిరుడే శాసనసభాధ్యక్షులు కావలసివుండి. కాని, కాలేదు. అప్పుడు కాకపోవడము మంచిదేనని అనుకుంటున్నాను. ఎందుకంటే,

"రొక్కము స్వీకరుపదవి
నిక్కంబని సభ్యులెల్ల నిరుడేజెప్పెన్ ।
చిక్కులు తీరెను నేటికి
యక్కట్టిక లేవుమనకు ఈశ్వర కృపచేన్ ॥

మధ్యలో ప్రభుత్వం పడిపోవడము, మళ్లీ ఎన్నికలు లేకుండా ఒకేసారిగా అయిదేండ్లపాటు వుండే శాసనసభకు మీరు Speaker గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు కాబట్టి మీకు నామనఃపూర్వకమైన నమస్కారములు సమర్పిస్తూ, మిమ్ములను మరొకసారి అభినందిస్తూ యీసభలో మీవద్ద మంచి సెలవు తీసుకొంటున్నాను.

Sri M. Satyanarayana Raju:—అధ్యక్షమహాశయా, మీరు యీ Speaker పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మా అభివందనలను తెలియపరుస్తున్నాము. తమరు యీ పదవికి యింతకుముందే రావలసింది. కాని అప్పటి శాసనసభలోవున్న ఇబ్బందులనుబట్టి అప్పుడు అంగీకరించడానికి మీమనస్సు నచ్చక, యిప్పుడు అంగీకరించారు. అది అంతయు దైవీకమేనని అంటాము. మీరు యిప్పుడు యీ శాసనసభకు ఒక తండ్రివంటివారు. కాబట్టి తండ్రికి సాధారణంగా చిన్నపిల్లలమీద ఆదరణాభిమానములు హెచ్చుగావుంటవి కాబట్టి పెద్దవారు తన బలముకొద్దీ, వయస్సుకొద్దీ, వుద్రేకపడి నప్పటికినీ, తాను పెద్దవారిని మందలిస్తూ యీ చిన్నపిల్లలను సక్రమముగా తమరు ఆదరించి, చిన్నవారు చెప్పేపలుకులను గౌరవించి శాసనసభయొక్క గౌరవం కాపాడుతూ యీచిన్న పార్టీలయిన Socialist పార్టీ, కమ్యూనిష్టుపార్టీలకుగూడా తగినంత గౌరవమునిచ్చి, సక్రమంగా నడిపించి. ఆదరిస్తారని ఆశిస్తూ నా అభివందనలను తెలియపరుస్తూ యింతటితో విరమిస్తున్నాను

Sir D. Ramabrahmam:—అధ్యక్షా, మనకు యింతకుముందువున్న మద్రాసు రాష్ట్రములోనూ, యిప్పుడు 1½ సం సాలుగా మనకు నూతనముగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రములోనూ మీతోగూడా నేను శాసనసభలో భాగస్వామిగావుండి శాసనసభా కార్యక్రమములో పాల్గొంటూవున్నప్పట్లో మీయొక్క గుణగణాలు, ఒడుదుడుకులు లేనితనాన్ని చూచి మీరు యిదివరకున్న రాష్ట్రశాసనసభకు అధ్యక్షులుగా రావలెనని అందరితోబాటు మేముకూడా ఆశించాము. ముందు 140 మంది సభ్యులతోవుండిన శాసనసభకు మీరు Speaker గా వచ్చి వుండవలసినవారు, కాని అట్లు జరగలేదు. అయినను బహుశ అప్పుడు మీకు లాయరువృత్తిలోవున్న ధనసంపదచేతనో, లేక మరే యితరకారణములచేతనో ఆ సదవకాశమును మీరు జారవిడుచుకున్నారు. అయినను అప్పుడువున్న ఒడుదుడుకులు అన్నియుకూడా తమకుతెలుసును. ప్రభుత్వపక్షములో లేకపోయినా ప్రభుత్వము తమరు అన్ని క్లిష్టసమయములలోను న్యాయదృష్టినే చూపారు. ఈనాడుకూడా సభాధ్యక్షస్థానాన్ని ఆక్రమించిన తరువాత మీరు పార్టీదృక్పధము లేకుండా, అందరిపక్షాలవారినందరిని సరిసమానంగా పాలిస్తారని, ప్రతిపక్ష సభ్యులహక్కులకు భంగమురాకుండా చేస్తారని సభ్యులందరుకూడా ఆశిస్తూ మిమ్ములను అధ్యక్ష స్థానమునకు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అందులకు మిమ్ములను అభినందిస్తున్నారు. అయినను ముందు మాకువున్న అనుభవమునుబట్టి చూస్తే, యీసభలో వేసేప్రశ్నల పరంపరలు అన్నికూడా ఏఒక్కసభ్యుని చేతులలోనే ఒకేరోజున అనేక ప్రశ్నలున్నవి. అటువంటి అవకాశమునకు తావు యివ్వకుండా మీరు ఆపద్ధతిని మార్చవలసి వచ్చిన్ని, యికమీదట మీహయాములోకూడా ఏఒక్కసభ్యునికినీ ఏఒక్కవిషయములోనైనా, యిన్ని ప్రశ్నలుమాత్రమే వేయాలన్న పరిమితిని ఏర్పరచి, ప్రతిరోజున్నూ యిన్ని ప్రశ్నలే రావాలనిచెప్పే రూలింగును తీసుకొనివచ్చి, సభ్యులలో అన్నివర్గాలవారికి సరిసమానంగా ప్రశ్నల పరంపరలు వచ్చేటట్లుచేస్తూ, సభలో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా కార్యక్రమాన్ని నిర్వ

హించాలని కోరుతూన్నాము. మీరు ఆవిధంగా సభాకార్యక్రమమును సక్రమంగా నడుపుటకు మీకు భగవంతుడు శక్తిసామర్థ్యాలుయిచ్చి, తోడ్పడుగాకయని కోరుతున్నాను. అవిధంగా సభామర్యాదలతో ఆంధ్రదేశములోవున్న యీ సభను నిర్వర్తింపచేసినట్లయితే, అఖిలభారతదేశానికి ఇది మార్గదర్శకంగా అవుతుందని ఆశిస్తున్నాను. ఇంతేకాకుండా, మద్రాసు రాష్ట్రములోని శాసన సభాధ్యక్షులైన శివషణ్ముఖంపిళ్లెగారి అనుభవముకూడా మీకువున్నది. ఇక్కడవున్న శ్రీ యన్. వెంకట్రామయ్యగారు సభాధ్యక్షులుగావున్న సమయములో సభలో జరిగిన ఒడుదుడుకుల అనుభవము కూడ మీరు గ్రహించగలిగారు. అయినా యిప్పుడు ప్రతిపక్షములో ఆరితేరిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు వున్నారు. వారితోబాటు శ్రీ వి.వి.జి రాజుగారున్నారు. అదియునుగాక యిదివరకు మద్రాసురాష్ట్రి లెజిస్లేటివ్ కౌన్సిలుకు చేర్మనుగావుండి అనుభవమును గడించిన శ్రీ రామకృష్ణరాజులుంగారున్నారు. ఇంకను ప్రతిపక్షములో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు వున్నారు. వీరందరు సభలో ఎట్టి ఒడుదుడుకులు రాకుండా చేస్తారని ఆశిస్తూ మిమ్ములను మరొకసారి అభినందిస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను

Sri. M. Rajeswara Rao:—అధ్యక్ష మహాశయా, గత ఎసెంబ్లీలో మీతో నాకు వున్న పరిచయాన్ని పురస్కరించుకొని యీ నాడు మీరు మన ఆంధ్రరాష్ట్ర అధ్యక్షస్థానమునకు ఎన్నుకోబడినందులకు నా సంతోషాన్ని వెలిబుచ్చాలన్న వుద్దేశ్యముతో నేను యిక్కడికి వచ్చాను. కాని ఆ విధంగా చేసేముందు ఒక విషయాన్ని నేను మీ దృష్టికి తేదలచాను. ఇంతవరకు ప్రతిపక్షములో రాబోయే నాయకుల ధోరణి చూస్తే, యిక్కడికి మీరు కాంగ్రేసు శాసనసభ్యులుగా ఎన్నిక కావడం, దానిద్వారా మీరు అధ్యక్షులుగా ఎన్నిక కావడం ప్రతిపక్షంలోని సభ్యులు కొద్దిగావున్న కారణంచేత వారి హక్కులకు ఏదో భంగము కలుగుతుందేమోనన్న భయాందోళన వెలిబుచ్చుచున్నట్లుగా కొంత నేను అర్థం చేసుకున్నాను. ప్రతిపక్షము వారికంటె ప్రభుత్వపక్షములోని వారి హక్కులకే ఒకొక్కసారి భంగము కలుగుతూ వుంటుంది. గత నా అనుభవాన్ని బట్టి చూస్తే, వీరందరు ప్రభుత్వపక్షములోని వారుగదా, వీరికి అవకాశముయిచ్చినా యివ్వకపోయినా పరవాలేదు అన్నవుద్దేశము కానరాగా నాకు అవకాశము రాదేమోనని భయపడుతూ వుండేవాణ్ణి, ప్రశ్నలువేసే సందర్భములోగాని, ఉపన్యాసాలుయిచ్చే సందర్భములోగాని ప్రభుత్వపక్షము వారికి అవకాశములు యిచ్చే సందర్భములో కొంత ఎక్కువగా ప్రతిపక్షములోని వారినే చూడడము సంభవిస్తూండేది. ఏమంది అని మేము Speaker గారిని అడిగితే, "you must catch by the ear and not by the leg" అని చెప్పడం పరిపాటి అయిపోయింది. కాని యీనాడు ప్రభుత్వపక్షములో ఎక్కువమంది వున్నారు గనుక, వారికి అవకాశములు యిచ్చినా యివ్వకపోయినా పరవాలేదనే వుద్దేశ్యమువుంటే, ఒకవేళ మాహక్కులకు భంగము కలుగుతుందేమో నన్నభయముతో మా హక్కులుగూడా సరిసమానంగా మీరు సంరక్షిస్తారనే వుద్దేశ్యముతో యీనాడు యీ విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మరొక విషయాన్నిగూడా, బహుశ యిప్పుడు నేను చెప్పడం, అది ఆ ప్రస్తుతమేకాని, అట్లాకాదనుకుంటాను. మా Constituency లో నేను హరిజన సభ్యుడనని మీకు తెలుసు, Constituency లో మాకుగూడా కొన్ని reservations యిచ్చిన విషయంగూడ మీకుతెలుసు అందుచేత ఒకవిషయం చెప్పదలచాను, ఇదివరకు గత 18 మాసాలలో Panel of Chairmen

(Sri M. Rajeswara Rao) [23rd April, 1955

యిక్కడ వేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన సంఘాలలోనైనా ఒక్క హరిజనసభ్యుడిని గూడా వేయకపోవడం జరిగినందున చాలా విచారింపవలసిన విషయం. కాని అది అంతముఖ్యమైన విషయం కాకపోయిననూ, యీ విషయాలన్నియు తమరు దృష్టిలో పెట్టుకొని, మీరుకూడా యీ సభలో కొంతకాలము వుండవలసినవారు, గనుక గత ఎన్నికలలో వీరు ప్రదర్శించిన వైఖరిని గురించి మీకు ఎలాంటి అభిప్రాయము వున్నప్పటికినీ వారిని సామరస్యంతో, వారియొక్క గౌరవాన్ని, మర్యాదలు కాపాడగలరన్న వుద్దేశాన్ని హరిజన ప్రజానీకానికి గూడా మీరు కలిగిస్తారనే నేను ఆశిస్తున్నాను.

మరొక విషయమేమిటంటే, మీరు యిక్కడ సాంప్రదాయాలు యీ సభలో చక్కగా నిర్వర్తించడమే కాకుండా మన శ్రీ శివషణ్ముఖం పిళ్లెగారు యిచ్చిన రూలింగ్సు యితర రాష్ట్రాలలో కూడా ఏవిధంగా పొగడబడినవో, అదేవిధంగా మీరు యిక్కడ ఏర్పాటుచేసే సాంప్రదాయాలుగాని రూలింగ్సుగాని యితర రాష్ట్రాలకుగూడా మార్గదర్శకంగా వుంటాయని ఆశిస్తున్నాను. అందులో మీరు యిచ్చిన interpretation చూచిన తరువాత నాకు ఏలాంటి సందేహము కలుగడములేదు కాబట్టి మీరు యిరుపక్షములలోగూడ బహుజాగ్రత్తగా చూస్తూ, అవకాశాలు యిచ్చేసందర్భములో పార్టీలకు అతీతులుగా వున్నారు కాబట్టి, అందరిని సరిసమానంగా చూస్తారని ఆశిస్తూ, యీనాడు మిమ్ములను యీ శాసనసభాధ్యక్షస్థానమునకు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మరొకసారి మీకు నా కృతజ్ఞతాభివందనములు చెల్లిస్తూ, సెలవుతీసుకుంటున్నాను.

Sri D. Kondaiah Chowdary:—సభాపతీ! మీరు న్యాయవాదులుగా వుండి ఏకగ్రీవంగా ఎన్నికకావడంలో న్యాయవాదులకు గౌరవం తెచ్చినందులకు ఇక్కడవున్న న్యాయవాదుల తరపున మీకు అభివందనలు సమర్పిస్తున్నాను. మాలో చాలామంది కొత్తగా ఎన్నికయినందువల్ల శాసనసభమర్యాద మాకు తెలియకపోవచ్చు. అది unwritten law కావడంవల్ల పూర్తిగా తెలిసే అవకాశం లేకపోవచ్చు. కాబట్టి తాము యీ విషయాలన్నీ తెలిసినవారు కనుక జూనియర్లు Bench యొక indulgence కోరినట్లుగా మేము మీ indulgence కోరుతున్నాం. మేము పొరపాట్లుచేస్తే మమ్మల్ని క్రమమార్గంలో నడపాలని indulgence కోరుతూ నెల్లూరు జిల్లా మెంబర్ల తరఫున, Bar Members తరఫున యిక్కడవుండే మెంబర్ల తరఫున అభివందిస్తూ విరమిస్తున్నాను.

Sri Uppada Rangababu :—Mr. Speaker, Sir, it is a moment of extreme happiness not only with some of us who have had the rare privilege of knowing you in person but of all members here, in that your choice is unanimous. We have known of occasions about you wherein you displayed high character, integrity and ability. If the past is any indication of the present then I think you richly deserve this. I echo the feelings of some of us who are new to this House that you will be considerate to us. In conclusion, I not only congratulate you on this auspicious occasion but I deem it a privilege of this House to have you as Speaker, who will carry the noble traditions of distinguished men like Patel and Tandon.

23rd April, 1955]

Sri Raja V V. Krishnamraju Bahadur:—అధ్యక్షా, ప్రస్తుతం 196 గురు ప్రజాప్రతినిధులు నిండు పేరోలగంగా వారలు తీరగా ఆశీనులైవున్న యీ సభాస్థలిని అలంకరించి అధికారం స్వీకరించినందుకు నేను తమరిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా సభాసాంప్రదాయాలను సభ్యుల హక్కులను ప్రజల కోర్కెలను తమరు చక్కగా సామర్థ్యముతో నెరవేరుస్తారని విశ్వసిస్తూ నేను నాసాటి సభ్యుల తరపున మా తూర్పు గోదావరిజిల్లా ప్రజల తరపున మరొకసారి అభినందిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri K. Punnayya:—అధ్యక్షా, తమరు యీ సభకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అభివందనలు కూడా మీశక్తిసామర్థ్యాలు అందరికీ తెలిసినటువంటివే. గత శాసనసభలో కూడా శాసనసభా కార్యక్రమ సందర్భంలో ఎంతవరకు సహకరించారో స్పీకరువారికి తెలిసినటువంటిదే. ఐతే అప్పుడప్పుడు క్లిష్టసమస్యలు వస్తూవుంటాయి, సభామర్యాదలకు శాసనసభా కార్యక్రమాల్లో సముచితమైన స్థానంవున్నది. దానికి ప్రాధాన్యత వున్నది. క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు precedents, conventions మనకు help చేయలేనిస్థితిలో ఉన్నప్పుడు ప్రొసీజరు twist చేయకుండా principles of equity, justice and good conscience ప్రకారం శాసనసభా కార్యక్రమం నడిపించడానికి ప్రతిపక్ష సభ్యులు కూడా ఎంతో help చేయాలని నా అభిప్రాయం. అంతేకాకుండా ఉన్నతమైన సాంప్రదాయాలతో స్వతంత్ర అభిప్రాయాలతో మనమిత్రులు చెప్పినట్టు యితర రాష్ట్రాలలో పేర్కొనబడునట్లు కార్యక్రమం నడుపబడాలని నా అభిప్రాయం తెలుపుతూ మరొకసారి మీకు నా అభివందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Kaleswara Rao:—అధ్యక్షా, 42 సంవత్సరాలు క్రిందట ఆప్పుడు నాయకులుగా వున్నటువంటివారు, వారికి అనుచరులుగా వున్నటువంటి మాబోటి వాళ్లం కోరి తెచ్చినటువంటి వుద్యమం సఫలీకృతమై ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత, ఆంధ్రులయొక్క కలలు నిజం అయినతరువాత, మొట్టమొదట జనరల్ ఎలక్షన్సు యిప్పుడు జరగడం, ఆ ఎన్నికలలో భారతదేశంయొక్క, డెమోక్రాటిక్ ప్రపంచముయొక్క, గౌరవమునకు తగినట్టుగా ఆంధ్రప్రజలు ఒక సుస్థిరమైనటువంటి ప్రజారాజ్యంస్థాపించే సంకల్పంతో, యీసభ్యులను శాసనసభకు ఎన్నుకోవడం గమనించవలసిన విషయం. అటువంటి సమయంలో తమరు ఏకగ్రీవంగా యీశాసనసభకు అధ్యక్షులుగా ఎన్నికవడం అది తమకు అర్హమయినట్టిదని మేముకూడా తమయొక్క సామర్థ్యాన్ని శక్తిసామర్థ్యాలను గుర్తించి ఆపని మీరు చేయగలరని నమ్ముతూ మీయొక్క కాలంలో యీశాసనసభయొక్క గౌరవము అనేక రెట్లు హెచ్చుతుందని ఆశిస్తున్నాము.

ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏసాంప్రదాయాలు అనుసరించడం అనేటటువంటి విషయంలో అక్కడ ఢిల్లీలో మవ్లంకరుగారు మద్రాసులో శివషణ్ముఖం పిళ్లైగారు తగినటువంటి సాంప్రదాయాలు అనుసరించి గౌరవం సంపాదించారు. ఈ ఆంధ్ర ప్రజలయొక్క మూడు సంవత్సరాల అభివృద్ధియావత్తు కూడా శాసనసభ చేతుల్లో వుంటుంది. సభ్యులంతా భేదభావాలు లేకుండా ఏది ప్రజలకు క్షేమకరమో అది చేయాల్సిన బాధ్యత వుంటుంది. ఆవిధంగా యీ శాసన సభ్యులందరిని సక్రమంగా గౌరవకరంగా ఆంధ్రదేశానికి లాభకరంగా నడిపించేటటువంటి ఆ అవసరం, ఆ బాధ్యత తమమీద వున్నది. తమరు తప్పకుండా దానిని చక్కగా నిర్వహిస్తారని మాకు తెలుసును, ఇప్పుడు మొత్తంలో

పార్టీ ఎక్కువబలంతో వున్నప్పటికీ ప్రతిపక్షం చెప్పినటువంటి మాటలు, వారు యిచ్చినటువంటి సలహాలు వాటిలో వున్నటువంటి మంచివాటిని గ్రహించి ప్రజలయొక్క ఉపయోగం కోసమని వాటినికూడా అమలు పెట్టవలసిన బాధ్యతవున్నది. మైనారిటీగావున్న ప్రతిపక్షంకూడా ఎప్పుడూ యీగవర్నమెంటును అప్రతిష్టపాలు చేద్దామా అని కాకుండా వారుకూడా సహకరించి సలహాలు యిస్తారని ఆశిస్తూ తమరిని అభినందిస్తూ విరమిస్తున్నాను.

*Sri B. Subba Rao:—అధ్యక్షా, మీరు యీశాసనసభకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయినందుకు హరిజనుల తరఫున తమను అభినందిస్తున్నాను. తమను అన్ని పార్టీలవారు చక్కటి న్యాయమూర్తి అని చెప్పుకునేలాగున అన్నిపార్టీలవారిని సమానదృష్టితోచూచి శాసన సభ్యుల హక్కులకు భంగముకలుగకుండా కాపాడుతారని ఆశిస్తూ మరొకసారి అభినందిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*Sri S. Jagannadham:—అధ్యక్షా, ప్రతిభావంతులైనటువంటి ప్రజ్ఞావంతులైనటువంటి మిమ్ములను యీనాడు ఈ శాసనసభకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు, ఏకగ్రీవంగా ఎన్నుకొన్న సోదర శాసనసభ్యులందరికి మీతరఫున, శ్రీకాకుళం జిల్లా ప్రతినిధుల తరఫున, ఈశాసనసభలోవున్నటువంటి న్యాయవాదుల తరఫున అభివందనలు అర్పిస్తున్నాను. తరువాత మీరు సామాన్య రైతు కుటుంబములో జన్మించి న్యాయవాద వృత్తిలో పట్టాసంపాదించి న్యాయంగా మీకర్తవ్యం నిర్వహించి వున్నారు. పెద్దపేరు ప్రఖ్యాతులు సంపాదించి వున్నారు. అవిధంగానే ఈశాసన సభలోకూడా రాబోయే అయిదుసంవత్సరాలు స్పీకరుగా వున్నంతవరకు మీకర్తవ్యం నిర్విఘ్నంగా కొనసాగించాలని ఆశిస్తూ మీకు ఆయురారోగ్య ఐశ్వర్యములు కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

* Sri T. Papa Rao:—అధ్యక్ష మహాశయా యీరోజు చాల శుభదినము. ఈ రోజున నూతన ఆంధ్రరాష్ట్రమునకు కొత్తగా ఎన్నికలు జరిగి తత్ఫలితముగా ఏర్పడిన ఈ కొత్త శాసనసభకు మిమ్ములను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నందుకు మీకు నాహృదయ పూర్వక అభివందనాలు అర్పిస్తున్నాను. ముఖ్యంగా మన శ్రీకాకుళమునుంచి సామాన్య రైతుకుటుంబములో పుట్టిపెరిగి యీ నాటికి శ్రీకాకుళము జిల్లాకు వన్నెతెచ్చే ప్రధాన స్థానములో వున్నందుకు నాహృదయపూర్వక అభివందనాలు అర్పిస్తున్నాను. ఇంతవరకు మన జిల్లా ఆర్థికముగాను సాంఘికముగాను రాజకీయముగాను చాల వెనుక బడింది. కాని యీరోజు ఆలోటు తీరిందని నేను ఆశిస్తున్నాను. ఈరోజున మన cabinet లో అచ్చన్నగారు అధ్యక్ష స్థానములో మీరు వుండగా విజయంగా మన జిల్లా ప్రజలకు యీ దీనావస్థ తొలగిందని తృప్తిపడుతున్నాను. సాంప్రదాయ సిద్ధముగా సభకు శక్తిపరుడు సరియైన విద్యా విజ్ఞానము వున్నటువంటివాడు అధ్యక్షుడుగా వుండవలెను. అప్పుడే ఆ శాసనసభ అత్యున్నతస్థాయిలో నడుస్తుంది. ఈ నాటివరకు మీ శక్తి మీ ప్రజ్ఞ వినియోగించుటకు అవకాశము కలుగలేదు. ఆంధ్రశాసనసభకే గాక ఆంధ్రరాష్ట్రమొత్తానికి విశాలమైన తెలుగువిద్యాపీఠ ఒక వున్నత స్థాయితో స్వపక్షము పరపక్షమనే వ్యత్యాసము లేకుండ నడుపుతారని మన జిల్లాతరఫున నా నియోజక వర్గప్రజల తరఫున మిమ్ములను అభివందిస్తూ విరమిస్తున్నాను.

*Sri B. Rajayya:—ఆంధ్ర శాసనసభాధ్యక్షా, మీరు ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు మీకు నా అభివందనాలు అర్పిస్తున్నాను. కొండజాతులవారి తరపున మీకు నా అభివందనాలు అర్పిస్తున్నాను. కొండజాతుల వారు చాల వెనుకబడియున్నారు. కనుక రాబోయే శాసనసభలలో మా గిరిజనసభ్యులకు, గిరిజనుల తరపున మాట్లాడడానికి సదవకాశము యిస్తారని నమ్ముతూ మీకు మరొకమారు అభివందనాలు అర్పించి విరమించుచున్నాను.

Sri D. V. Subba Rao:—అధ్యక్షా, మీరు శాసనసభా అధ్యక్షులైనందుకు అనేక మంది శాసనసభ్యులు మిమ్ములను అభినందించుతూ ఉపన్యసించారు. ఆ విషయమునే మళ్లీ చెప్పిన కాలాతీతముగా వుంటుంది. అనేక మంది సభ్యులు తమ గత చరిత్రను తమహోదాను గురించి మాట్లాడారు. మిమ్ములను యీ వున్నతస్థానానికి ఏకగ్రీవముగా ఎన్నుకొని మీ గౌరవప్రతిష్ఠలు నిలబెట్టి శాసనసభ్యులు కూడా తమ గౌరవాన్ని నిలబెట్టుకున్నారనే చెప్పవచ్చును. ప్రభుత్వ పక్షము వ్యతిరేకపక్షాన్ని అణగ ద్రొక్కడానికి ప్రయత్నిస్తుంది. క్రిందటిసారి గుప్పెడుగావున్న కాంగ్రెస్‌పక్షము ఇప్పుడు గంపెడైంది. గంపెడుగావున్న కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు గుప్పెడైంది. కాంగ్రెస్ పక్షము ప్రతిపక్షమును అణగద్రొక్కవలెనని ప్రయత్నించవచ్చును. మీరు నిష్పాక్షికముగా ప్రతిపక్షమువారికి సంపూర్ణ అవకాశము కలుగజేయవలెనని కోరుతు విరమించుచున్నాను.

Sri N. Ramulu:—అధ్యక్షా తాము ఏకగ్రీవముగా ఎన్నికైనందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఆంధ్ర శాసనసభ వ్యవహారాలు నిష్పాక్షికముగా నిష్కర్షగా వ్యవహరించి అధ్యక్షస్థానాన్ని అలంకరించగలరని నమ్ముతున్నాను. యీనాడు యీ ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినందుకు ముఖ్యముగా ఆంధ్ర ప్రజానీకము తరపున శ్రీ కాకుళము జిల్లాప్రజల తరపున మీకు నా అభివందనాలు.

*Sri P. Gunnayya :—అధ్యక్షా యీదినము చాల సుదినము. ఇంతకుముందు తమరు గత 13 మాసములుగా ఆంధ్రరాష్ట్రములోను మద్రాసులోను మాతోబాటు M. L. A.గా వుండేవారు. అప్పుడు పట్టని అదృష్టము ఇప్పుడు 196 మంది సభ్యులచేత ఏకగ్రీవముగా ఎన్నుకోబడి అధ్యక్షపదవి నలంకరించి చాల గౌరవించినందులకు మనజిల్లా ప్రజలతరపున ఆంధ్రరాష్ట్ర ప్రజలతరపున హరిజనుల తరపున మీకు నాహృదయపూర్వక అభివందనాదులు అర్పిస్తున్నాను.

*Sri G. Narasimhamurthi:—మాననీయ అధ్యక్షా, తమవిజయసందర్భములో పెద్దలు తమకు అనేక సలహాలిచ్చారు. చిన్నలు అనేక కోర్కెలుకోరారు. నేను కోర్కెలుకోరే వాడినేగాని సలహాలిచ్చేవాడనుగాను. ముఖ్యముగా ఇప్పుడు సుస్థిరప్రభుత్వము ప్రజాస్వామిక ప్రభుత్వము ఏర్పడిందనే సంతోషము జనసామాన్యములో వెల్లివిరుస్తున్నది. తమరు సమర్థులు అనే విషయములో సందియములేదు. మీరు శాసనసభా అధ్యక్షులుగా రావడము వల్ల యీ సంతోషము రెట్టింపు కాగలదని అనడానికి సందేహములేదు. కొంతమంది మిత్రులు తమను పరుల అధ్యక్షులు గావాలని కోరారు. కాని నేను కోరేదేమంటే అధ్యక్షులు నిర్ణయించిన సాంప్రదాయాలు శాసనాలు శాశ్వతముగా వుండాలని కోరుతూ మిమ్ములను అభినందిస్తూ విరమించుచున్నాను.

[23rd April, 1955

Sri P. Sreeramulu :—గౌరవనీయ సభాధ్యక్షా, నాకు ముందు మాట్లాడిన మిత్రులు తాము అధ్యక్షస్థానము వహించడానికి మీకుగల ప్రతిభలు చెప్పారు. వానికితోడు మీకుగల మరొకలక్షణము మీరివి ఆంధ్రరాష్ట్రములో ఎన్నికల అనంతరము ఏర్పడిన యీ శాసనసభకు తొలిగా అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవముగా జరుగుట యీ శాసనసభ్యులే కాక యావత్తు ఆంధ్ర దేశము గర్వించదగిన విషయము. Minority పక్షహక్కులను కాపాడమని పలువురుసభ్యులు విజ్ఞప్తిచేశారు. తప్పక అట్లు కాపాడవలసినదే. ఐతే majority పార్టీకిచెందిన హక్కులన్న హక్కులను కూడా తగ్గించక కాపాడవలెనని మనవిచేస్తున్నాను. నేను హృదయ పూర్వకముగా మరొకసారి మిమ్ములను అభినందిస్తున్నాను

Sri. K. Santhappa :—అధ్యక్షా ఏకో పురాణంలోను హరికథలోను చెపుతుంటారు, వెయ్యియజ్ఞాలు చేసిన దేవేంద్రుడు స్వర్గానికి అధిపతి అని. ఆ విధంగా మీరు అధ్యక్షులు అయినందుకు అనంతపురంజిల్లా వారి తరపున మా సంతోషాన్ని తెలియచేస్తున్నాను.

Mr Speaker:—సభానాయకా, ప్రతిపక్షనాయకులారా, గౌరవనీయులైన సభ్యులారా ఈసభకు నన్ను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మీకు నా కృతజ్ఞతాభివందనములు తెలుపుచున్నాను. ఈపదవి గురుతర బాధ్యతాయుతమైనదని మనందరకు తెలిసిన విషయమే. ఇంతపెద్ద బాధ్యతను దీర్ఘానుభవంలేని నాబోటివారు నిర్వహించడం సాహసమేనని నేను తలస్తూవచ్చాను. గత సంవత్సరం ఉప ముఖ్యమంత్రిగారైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నాయందున్న వాత్సల్యంచేతనేమి గౌరవంచేతనేమి ఈబాధ్యత వహించవలసిందని ఒకసారి కోరినారు. అప్పటికి నాకున్న ప్రతిబంధకాలవల్ల—నాలోవున్న జంకు కావచ్చును—ఇంతటి బాధ్యతాయుతమైన స్థానం పుచ్చుకొనేందుకు సాహసించలేక పోయాను. నేడు ఈ పదవికి పూనుకొన్నాను అంటే, ప్రవీణులు, అగ్రేసరులు పార్లమెంటరీ విధానంలో ఆరితేరిన వారు ఉభయపక్షాలయందు వుండి వారి సహకారం నాకు పూర్తిగా లభింపచేసే సూచన ఈ ఏకగ్రీవ ఎన్నికవల్ల కన్పించినందునే నాకు ధైర్యంకలిగింది. సభానాయకులైన గోపాలరెడ్డిగారు పార్లమెంటరీ అనుభవంలో ప్రభుత్వ కార్యదీక్షతలో పెద్ద పేరు గాంచిన విఖ్యాతపురుషులు. ప్రతిపక్షంలో అలంకరించిన శ్రీ సుందరయ్యగారు ఈ సభకంటె ఔన్నత్యంలోవున్న భారతపార్లమెంటులో పేరుప్రతిష్ఠలు సంపాదించి సభామర్యాదలు పూర్తిగా అవగాహన చేసుకొని ఇపుడు తోడ్పడడానికి పూనుకొన్నారు. శ్రీ పి. వి. జి. రాజుగారు సోషలిస్టు పార్టీ నాయకులు. వారితో నాకు గత ఎసెంబ్లీలో ఏకీభావం లేకుండాపోయినా వారియెడల నాకు నిరంతరం అత్యుత్తమమైన గౌరవంకలదు. వారి వాక్చాతుర్యం, వారి కార్యదీక్షత, వారుపూనిన పాయింటును గట్టిగా చెప్పేసామర్థ్యం చూస్తూ నేను అనేకసార్లు ఉత్సాహపడుతూ, సంతోషిస్తూ వచ్చేవాడిని, అట్టివారిని ప్రతిఘటించడం సంతోషదాయకమైన పని అని సిద్ధాంతరీత్యా, చమత్కారరీత్యా ప్రతిఘటిస్తూ వచ్చేవాడిని. చాలా సౌమ్యభావంతో వారు హర్షిస్తూ ఆమోదించినందుకు వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. అనేకమంది మిత్రులు సభాసాంప్రదాయాలలో, క్రొత్త సాంప్రదాయాలు ఏర్పరచడంలో, రక్షించడంలో తగు ఉత్సాహం వహించాలని ఉద్ఘాటిస్తూ వచ్చారు. పార్లమెంటరీ విధానం మనకు క్రొత్త అయినప్పటికి ప్రజాస్వామ్య విధానం అవలంబించిన అన్ని దేశాల్లో పార్లమెంట్లు పనిచేస్తున్నవి. ముఖ్యంగా బ్రిటిష పార్లమెంటు కొన్ని యేండ్లు తరబడి పనిచేస్తూ అన్ని దేశాల పార్లమెంట్లకు మార్గదర్శకమై ప్రవర్తిస్తున్నది. ఆసిద్ధాంతాలు మనాకు మనమేగాక ఇతర శాసనసభల్లోను, స్వాతంత్ర్యంరాక పూర్వం వున్న సభల్లోను పార్లమెంటరీ విధానంయొక్క ముఖ్య

అవసరంగా పరిగణిస్తూ వచ్చారు. మనదేశం, మనభాష, మనసంస్కృతి, చరిత్రలదృష్ట్యా కొన్ని అవసరమైన మార్పులు చేసుకోవచ్చును. ఆమార్పులు సభానాయకులు, ప్రతిపక్షనాయకులు, సభాసదుల సహకారంతో, వారి అంగీకారముతోనే, మనందరం కలిసి ఆకొత్త సాంప్రదాయాలు ఏర్పరుచుకోవచ్చునని నేను ఎల్లప్పుడూ తలస్తూవుంటాను. స్పీకరు స్థానంలో వుండి రూలింగు ఇచ్చే అధికారం నాకువున్నా, దానికి తగిన ప్రాతిపదిక, తగినసలహా ఇచ్చే మహామహులు సభానాయకులు, ప్రతిపక్షనాయకులు నిరంతరం వారిసహకారాన్ని వారు ఇస్తుంటారు. వారి సహకారంతో ఏ సాంప్రదాయాలు ఏర్పరుచుకోవలసి వున్నా వాటిని ఏర్పరుచుకోవచ్చును శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు రూల్సు కమిటీవిషయమై హెచ్చరించారు. రూల్సుకమిటీ కొంతకాలం అసంపూర్ణంగా పనిచేసిన తరువాత శాసనసభ విచ్ఛిన్నంకావడం జరిగింది. రూల్సు ఈ సభాకార్యక్రమం నిర్వర్తించుకోడానికి తగినట్లుగా చేసుకోవాలి. ఆరూల్సుకు guidance గా బ్రిటిష్ పార్లమెంటునుంచి మనదేశంలోని లోకసభరూల్సు చాలా తోడ్పడగలవు. రూల్సు సాధారణంగా శాసనసభా కార్యక్రమం, procedure చక్కగా నిర్వర్తించుకోడానికి ఉద్దేశించినవికాని substantial law కాని శాసనాలుకాని కావు. కనుక అవి మనకు అనుకూలంగా తయారుచేసుకొనుటకు ఎట్టి అభ్యంతరం వుండదని ఆశిస్తున్నాను. శ్రీ పి.వి.జి. రాజుగారు ఈ సాంప్రదాయాల విషయంలో ముచ్చటిస్తూ, బ్రిటిషు సాంప్రదాయాలు, ఫ్రెంచి సాంప్రదాయాలు వున్నవని, వాటిలో ఏది సముచితమో అది అనుసరించాలి అన్నారు. మనం ఒక్క బ్రిటిషు, ఫ్రెంచి దేశాల సాంప్రదాయాలే కాకుండా ఏ పార్లమెంటులోగల సాంప్రదాయాలు మనకు అనుగుణంగా వుంటాయో వాటినన్నింటిని అవలంభించడంలో ఏమీ తప్పులేదు. ఎక్కడ రూల్సువుంటవో, రూల్సుచే నిర్వచన కాకుండా వుంటుందో, అట్టివిషయాలలో conventions అగత్యం ఏర్పడుతాయి. ఈ సాంప్రదాయాలను సమయానుకూలంగా, పరిస్థితులకు అనుకూలంగా, ఇదివరకు వున్న సాంప్రదాయాలను గుర్తించుకొని వాటికి విభిన్నంకాకుండా మనం చేసుకోడంలో ఎట్టి అభ్యంతరం వుండదని నేను అనుకొంటున్నాను.

మరికొందరు మిత్రులు శాసనసభలో Question Hour అంటే ప్రశ్నలువేసే కాలముయొక్క పరిమితిని పెంచవలసినదిగా కోరినారు. నిజముగా, ఈ శాసనసభా కార్యక్రమంలో ఈ ప్రశ్నలువేసే విధానం చాలాముఖ్యమైన ఘట్టమని మనకందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వముయొక్క దైనందిన వ్యవహారాలలో లేక ప్రభుత్వములో ఏవైనా లోపాలుంటే, అవి ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకూ, ప్రభుత్వవిధానాలతో మనము ఏకీభవించనప్పుడు, వాటిని విమర్శించేందుకు ఇది చాలా అనుకూలపడుతూ ఉంటుంది. అయితే విషయముయొక్క ప్రాముఖ్యతనుబట్టి ప్రశ్నలు వేసుకొంటూ ఈ Question Hour ను మనము సక్రమంగా వినియోగించుకొంటే ఇప్పుడున్న గంటకాలము చాలునని నేను భావిస్తున్నాను. ఒకప్పుడు ఈ గంటకాలము చాలదని సభానాయకులు, ప్రతిపక్షనాయకులు భావించినప్పుడు దానివిగురించి మనము వేరే ఆలోచన చేసుకొని ఏవిధంగా దీనిని సవరించుకొంటే అనుకూలంగా ఉంటుందని మీరు తలుస్తారో ఆ విధముగా చేసుకోడానికి అభ్యంతరం ఉండదు.

ఈ శాసనసభలో జరిగే చర్చలు చాలాముఖ్యమైనవి. శాసనాలు ఈ చర్చల మూలంగా జరుగుతుంది. రెండుకోట్ల ఆంధ్రులయొక్క శ్రేయస్సు ఈ చర్చలపై ఆధారపడిఉంది. దేశ

మంతటను ఇంకా ప్రజాస్వామికము కొత్తగా ఉన్నది. ప్రజానీకం ఈ శాసనసభలోని చర్యలను ఆదర్శపూర్వకంగా తీసుకొని ప్రజలుకూడ ఊహించుకోవడం వలుకుతూ ఉండడం, పనిచేస్తూ ఉండడం జరుగుతూఉంటుంది. మన దేశానికి క్రొత్తగా ఏర్పడ్డ ఈ ప్రజాస్వామ్యం సక్రమ పద్ధతులలో నడిచేందుకు మన శాసనసభలోని చర్చలు చాలావరకు తోడ్పడవలసియున్నదని నమ్ముతూ ఉంటాను. కనుక ఈ చర్చల ప్రాముఖ్యతను మనముగ్రహించి, ప్రజలలో ఉన్నత భావాలు సక్రమమైన పద్ధతులలో ఉత్పన్నం చేయడానికి తోడ్పడగల చర్చలు మనం సాగిస్తూఉంటే ప్రజలు కూడ ఈ నూతనమైనటువంటి ప్రజాస్వామికమునకు అలవాటుపడడం సక్రమమైన మార్గాలతో వారుకూడ ఆలోచనచేస్తూ ఉండడం, ప్రజాభిప్రాయాన్ని మనకుకూడ సక్రమమైన పద్ధతిని అందజేస్తూ ఉండడం, జరుగుతుంది. ఈ శాసనసభలో ఆ అభిప్రాయాన్ని మనం శాసనాలు చేయడం మొదలైనవాటికి ఉపయోగించుకోవడం జరుగుతూఉంటుంది. ఇక్కడ జరిగిన చర్చలు ఉన్నత స్థాయిన, సాంప్రదాయసిద్ధంగాను, ప్రజామోదకరంగాను, ప్రజాలాభకరంగాను సదా సాగించుకొందుముగాక యని నేను తలుస్తూఉంటాను. సుప్రసిద్ధమైన Parliamentarians ఈ సభలో ఉండడం నాకు ఒకధైర్యము. వారియొక్క influence తో ఈ సభలో చర్చలు మనము ఉన్నత స్థాయిలో సాగించగలమని ఆశిస్తూయున్నాను. శ్రీ రామక్రిష్ణరాజుగారు పూజ్యులు ఇది వరకు వారు ఇటువంటి స్పీకరు తుల్యమైన పదవిని అలంకరించి, సభాకార్యక్రమాన్ని నిర్విఘ్నంగా, జయప్రదంగా నడిపించినారు. వారు చాలా సముచితమైనటువంటి సలహాలు మనకు ఇచ్చారు. Walk-outs కు తగిన అవకాశాలు రాకుండా చేయవలసిందని వారి ఉపన్యాసంలో చక్కగా చెప్పారు. సభ్యులు సహకారం ఉండేంతకాలము నా కార్యక్రమమును సక్రమంగా నిర్వహించడానికి తగినంత అవకాశము కలుగుతుందని, మీ సహకారం ఉన్నంతకాలము నేను ఇచ్చే rulings లో ఎట్టి లోపములేకుండా ఉండడానికి అవకాశము కలుగుతుందని, Walk-outs, అట్టి సన్నివేశాలు జరిగించే అవకాశాలు లేకుండా ఉంటుందని నేను నమ్ముచున్నాను. ఆ విధంగా మీరు తోడ్పడి ఈ సభా కార్యక్రమాన్ని సక్రమంగా నడిపించడానికి నాకు అవకాశము ఇచ్చేంత మేరకు ఈ సభయొక్క గౌరవప్రతిష్ఠలు పెరుగుతూ ఉంటాయి. అది మనము దృష్టిలో పెట్టుకొని ఈ సభకార్యక్రమాన్ని చక్కగా నడిపించుటకు మీరు నాతో సహకరించవలసిందని మరొక సారి నేను కోరుతూఉన్నాను.

భాషా విషయంలో కొందరు మిత్రులు తెలుగుభాష ఒకటే తెలిసి ఇంగ్లీషుభాష తెలియనివారు చాలామంది ఉంటారు గనుక అటువంటివారు ఈ సభకార్యక్రమాన్ని, ఈ సభలో చర్చింపబడే విషయాలను తెలుసుకోడానికి అవకాశము కల్పించవలసిందని కోరినారు. ఇది ప్రభుత్వ సహకారంతో జరుగవలసిన విషయమేమోనని నేను అనుకొంటాను. గత అసెంబ్లీ దృష్ట్యా, ఈ సభలో తెలుగులోనే మనము చర్చిస్తూ ఉండడం జరుగుతూవచ్చింది. కనుక ఈ నాడు జరిగిన ఉపన్యాసములు వలనే సాధ్యమైనంతవరకు తెలుగులోనే ఉపన్యాసాలు జరుగుతూఉంటాయి. అందుచేత ఇక్కడ జరిగే చర్చలు ఉపన్యాసాలు తెలుసుకోవడంలో సభ్యులకు ఎట్టిఇబ్బంది ఉండదని నేను అనుకొంటున్నాను. అయినా, దానివిషయంలో ఏదైనా మార్పులు అవసరమని తోస్తే, ప్రభుత్వ సహాయంతో ఆ మార్పులు చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాము.

కొంతమంది మిత్రులు, గౌరవసభ్యులు వసతిగృహముల (Hostels) లో పడుచున్న ఇబ్బందులు గురించి ముచ్చటించారు. నేను గత ఏడాదికాలము ఇప్పుడును, వసతి గృహములోనే ఉంటున్నాను. నాకుగూడ తెలుసును. మీకుఉన్న ఇబ్బందులు సవరించడానికి తగిన ఏర్పాట్లు చేసుకొనుటకు ఏమి అటంకము ఉండదని నేను అనుకొంటున్నాను. ఆ ఇబ్బందులు నాదృష్టికి తీసుకొని వచ్చిన అవి ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేసి వాటిని సవరించవలసిందిగా చెప్ప గలనని మనవి చేస్తున్నాను.

తరవాత ఈ శాసనసభ భవనం చాలదని 196 సభ్యులకు అనుకూలంగా ఉండేటట్లు ఏర్పాటు చేయవలసినదని కొందరు మిత్రులు సూచించారు. ఆసూచన ప్రభుత్వ పక్షమువారుకూడ విన్నారు. దానికి తగిన ఏర్పాట్లుచేయడానికి వారు తప్పకుండా ఆలోచిస్తారని నేను అనుకొంటాను. అయితే, నాకు తెలిసినంతవరకు క్రొత్త శాసనసభా భవనము ఏర్పాటుచేయడానికి ఆలోచనలు ఇదివరకే ఉన్నాయి. గనుక ఆసభ భవనము రాగానే, ఈ ఇబ్బందులన్నీ తొలగగలవని ఆశిస్తున్నాను.

స్త్రీలకు ప్రత్యేకంగా సౌకర్యం ఏర్పరచ వలసిందన్నారు. మన హిందూసాంప్రదాయంలో స్త్రీఅంటే మనకు ఎంతో గౌరవమన్న సంగతి మీకందరికి తెలిసిన విషయమే. గౌరవపాత్రులైనటువంటి స్త్రీ ప్రతినిధులకు కూడ తెలుసును. వారికి ఎట్టి ఇబ్బందులు లేకుండా ఈసభలో ఉన్నవారు తగినసౌకర్యాలు ఏర్పరుస్తారని నేను ఆశిస్తున్నాను. వారికి ప్రత్యేకమైనటువంటి సౌకర్యములేమైన కావలసియుంటే నేను తప్పకుండా ఏర్పాటు చేస్తానని మనవి చేస్తాను.

ఇక opposition విషయములో ప్రతిపక్షము అనేకవర్గాలుగా ఉండడంచేత ఏవర్గాన్ని ప్రతిపక్షంగా మనం ఏర్పాటుచేసుకోవాలన్న విషయము తెల్చుకోవలసి యున్నది. దాన్నిగురించి కొందరు మిత్రులు సూచించారు. ఈ విషయము సభానాయకులతోను, ప్రతిపక్షములతోను ఆలోచించి, Parliamentary Rules దృష్ట్యా, సిద్ధాంతరీత్యా, నిర్ణయించుకోవలసి యున్నది. కనుక వారితో సంప్రతించి తెలుసుకోగలమని నేను అనుకొంటాను. ఇది ఒక పెద్ద క్లిష్టపరిస్థితిగా ఏర్పడిందని అనుకోను.

ప్రతిపక్షం యెప్పుడు బలహీనంగా వున్నదని, ప్రతిపక్షంవారి హక్కులు కాపాడవలసిందని పలువురు గౌరవసభ్యులు తమతమ ప్రసంగాలలో తెలియజేశారు. సభలో వున్నవారు ప్రభుత్వ పక్షం వారైతేనేమి, ప్రతిపక్షం వారైతేనేమి, అందరూ సమానంగా ఒకేదృష్టి, ఒకేగౌరవం, ఒకే రక్షణ పొందగలరని మనవిచేస్తున్నాను. ఇదివరకు వున్న సాంప్రదాయాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయి. ప్రతిపక్షంవారి హక్కులకు ఎట్టిభంగము కలుగకుండా వుండగలదని నేను వారికి తెలియజేస్తున్నాను. సభాధ్యక్షుని నిర్ణయాలు ఎప్పుడైతే నిష్పాక్షికదృష్టితో జరుగుతాయో, అప్పుడే వాటికి గౌరవం, గొప్పతనం, ప్రాశస్త్యం కలుగుతుంది. అయితే ఒకప్పుడు ఒక వర్గానికో, వ్యక్తికో అవి అసంతృప్తి కలుగజేసినా, అట్టి రూలింగ్సు ప్రజాసామాన్యానికి సభవారికి మొత్తంగా ఆమోదప్రాయంగా వుంటాయని నా ఉద్దేశ్యం. అట్టి నిష్పాక్షికమైన దృష్టితో అన్ని వ్యవహారాలు యీ సభలో జరిగేటట్లు చేయడానికి ప్రయత్నిస్తానని మీకు వప్పజెబుతున్నాను. సభలో సంఖ్యాబలంతో నిమిత్తంలేకుండా ప్రభుత్వపక్షం, ప్రతిపక్షంఅనే discrimination

(Mr. Speaker) [23rd April, 1955

లేకుండా సభాసంబంధమైన హక్కులు వున్నంతవరకు వాటిని కాపాడి యీ సభవారికి ఆమోదకరంగా వుండేటట్లు ప్రవర్తించటానికి ప్రయత్నిస్తాను. ఈ పెద్దకార్యము, గురుతరమైన భారము నామీద సభ్యులందరు ఏకగ్రీవంగా పెట్టారు. ఈ కార్యక్రమము నేను నిర్వహించడానికి మీయొక్క సహకారము యివ్వవలసినదని పదేపదే మిమ్ములను కోరుతూ నా ప్రసంగము యింతటితో విరమిస్తున్నాను. అనేకమంది మిత్రులు చేసిన సూచనలు ఎంతవరకు ఆచరణ యోగ్యముగా వుండునో చూచి, అవి అంతవరకూ అమలు చేయడానికి తగిన ప్రయత్నంకూడా చేస్తాను.

I have to remind hon. Members that the Governor will address the House at 5-30 p.m. to-day and that the House will meet at 11 A. M. on Monday, the 25th instant.

The House then adjourned.

SPECIAL ADDRESS BY THE GOVERNOR, HIS EXCELLENCY SHRI CHANDULAL MADHAVLAL TRIVEDI, UNDER ARTICLE 176 (1) OF THE CONSTITUTION OF INDIA TO THE MEMBERS OF THE ANDHRA LEGISLATIVE ASSEMBLY AT THE LEGISLATIVE ASSEMBLY HALL, KURNOOL, at 5-30 P.M. on SATURDAY 23rd April 1955.

Saturday, 23rd April 1955

HIS EXCELLENCY THE GOVERNOR'S ADDRESS

His Excellency on arrival was received at the entrance to the Legislative Assembly Buildings by the Speaker (The Hon. Sri Rokkam Lakshminarasimham Dora), and the Secretary to the State Legislature.

His Excellency and the Speaker were led in a procession by the Military Secretary to the Governor and the Secretary to the Legislature and conducted to the dais.

The arrival of His Excellency the Governor was announced by the Deputy Secretary to the Members, who stood up as His Excellency entered the Chamber. The Members sat down after the Governor took his seat on the dais. The Hon. Speaker sat on the right side of His Excellency.

His Excellency then delivered the following Address:

Honourable Members of the Legislative Assembly,

With this session of the State Legislature, we begin a new chapter in the history of our State. This is the first session of the State Legislature after the first general election since the formation of our State, and I have summoned you, my friends, as soon as possible after the formation of a Council of Ministers in order that the Legislative Assembly should elect its Speaker. To you, Mr. Speaker, I extend my sincerest felicitations and wish you a very successful tenure of office. May I, at the same time, extend to all of you, both individually and collectively, my hearty greetings and cordial good wishes.

We have gone through almost a mammoth general election which aroused interest not only in India, but also in several countries outside. The smooth conduct of the election has won universal approbation, and I am sure the House will join me in paying well-deserved tribute to all the officers who have been in

charge of elections and above all to the voters of Andhra, our fellow citizens, men and women, who co-operated to make the general election the success it has been.

2. In February 1954, the Planning Commission approved a provision of Rs. 58.66 crores for the First Five-Year Plan of the State. Though up to 30th September 1954 the actual expenditure was only Rs. 34.63 crores, there was a rise in the tempo of activities during the last six months, and it is expected that over 70 per cent of the provision would have been spent by 31st March 1955.

The most important feature of the Second Plan, as distinct from the First, is that it is to be built from the village upwards. The central objectives of the Second Plan are increased employment and production with the object of doubling real income within the shortest period, bringing about of social change by the spread of the co-operative movement in its varying forms and the inculcation of the spirit of self-help and mutual help. My Government have recently issued instructions to ensure that the build-up of village and district plans becomes a live process, concerned not merely with local amenities but also more intimately with production and employment as well as the welfare of Harijans.

Detailed instructions for the preparation of village and district plans, municipal and urban plans and the State Plans have been issued, and the progress will be closely watched. You, my friends have also been requested individually to extend your co-operation, and my Government look forward with confidence to receiving from all of you every assistance and each of you can give in making these plans both realistic and comprehensive.

There are at present two Community Projects, two Community Development Blocks and 27 National Extension Service Blocks in our State. It is expected that by the end of the Second Five-Year Plan, the whole country including, of course, Andhra would be covered by the National Extension Service Scheme.

To the end of February 1955, the approximate total expenditure incurred in these 27 blocks was Rs. 21 lakhs of which contributions from the public alone amounted to Rs. 8½ lakhs.

We have reorganized and strengthened the Planning and Development Department, and have also done our best to inculcate and foster a correct approach to problems of development

on the part of the public services of all grades by means of conferences, seminars and group discussions, and with increasing public participation, we expect solid and fruitful progress in Community Projects and National Extension Service Blocks.

3 *Irrigation—*

Nandikonda Project.—More than anything else in recent times, Nandikonda Project has been agitating the minds of countless thousands of our fellow citizens in Andhra. It is a gigantic work, probably the biggest of its kind in South India and one of the biggest in India and our efforts in this direction are now beginning to bear fruit.

The Government of India and the Planning Commission laid down certain conditions before they could extend their full co-operation and desired that the Andhra Government should agree to implement by legislation and other action the financial basis of the Project as submitted by the Governments of Andhra and Hyderabad, or of such other modified form of the Project as may be decided upon by the Government of India. The financial basis of the scheme comprises of (*a*) betterment levy and water-rates, (*b*) sale proceeds of State waste lands and (*c*) normal realization of land revenue. The first phase of the Project is estimated to cost roughly Rs. 75 crores, and the entire project approximately Rs. 122 crores. Unless we assure the Planning Commission and the Government of India of the acceptance of these conditions and pre-requisites they will not be able to sanction a work of this magnitude.

Now that my Government have accepted the conditions to which I have referred, we are certain that the Project will soon be taken up for execution through a Joint Control Board. In fact, you will be glad to note that preliminary work on the Project has already commenced in the shape of a road from Macherla to the dam site.

Betterment levy.—It has been long under consideration to introduce legislation for a 'betterment levy' in order that the new and vast Projects we are undertaking and we shall undertake may not be financially burdensome on us and on our posterity, and having due regard to all aspects of the matter, my Government propose to undertake legislation in this behalf as soon as possible.

Vamsadhara Project.—The Project report which contemplates a dam at Gotta and a regulator at Singidi has been sent to the

Planning Commission and is being scrutinized by a Technical Committee at Delhi. As the project submerges some land in Orissa, my Government are corresponding with the Government of Orissa, in order to secure their assent and co-operation which I am fully confident will be forthcoming.

Tungabhadra High Level Canal.—In the light of the discussions at the technical level between the representatives of our Government and the Central Water and Power Commission at Delhi, my Government have drawn up and forwarded over six weeks ago to the Planning Commission a final note of our views on the observations of the Government of Mysore in regard to the Tungabhadra High Level Canal. The Government of India has been requested to arrange a conference of the representatives of both the Governments concerned, *i.e.*, our Government and the Government of Mysore, under the aegis of the Planning Commission, and we hope that it may be possible to begin work on this during the current year. I can assure you that my Government will do everything possible to expedite the sanction of this project.

Major, Medium and Minor Irrigation Schemes for the Second Five-year Plan

We have intimated to the Planning Commission that there are a number of medium and minor irrigation schemes spread all over the State, mostly in arid zones which, when taken up, will help to make prosperity in our State broad-based, and we requested the Commission to privide a sum of Rs. 10 crores in the Second Five-Year Plan for taking up these schemes according to a programme which is being drawn up.

4. *Exemption of certain holdings from payment of land revenue.*—It was decided some time ago to exempt all persons liable to pay to the Government in the aggregate Rs. 10 and less by way of land revenue, water-rate and cesses. My Government have since reviewed the situation, and having regard to the large deficit in our finances and the vast development programme they have and will have on their hands, they have decided not to implement that decision at present.

In my last address to the Assembly, I had also referred to the constitution of the Land Reforms Committee. The Committee is still engaged in its work, and is expected to conclude its task within the next two or three months. My Government propose to undertake a careful examination of the recommendations of the

23rd April, 1955]

Committee as soon as they are received, before they lay before you proposals for enactment of necessary measures of reform.

My Government have in particular realized and appreciated the urgent need for land reforms and legislation in respect of Inams. Suitable legislation will be brought forward in respect of both these items as early as possible.

5. *Minor Ports*.—The Government of India have sanctioned a loan of Rs. 4.68 lakhs towards expenditure on development schemes in respect of minor ports in this State, the amount is, of course, by no means large and it is proposed to spend this amount on certain improvements to Kakinada and Masulipatam ports.

A minor port on the estuary of the river Khandaleru in the Nellore District has vast possibilities, and this matter is being vigorously pursued.

6. *Electricity*.—The Machkund Scheme is expected to be partly brought into beneficial use by June 1955, and the Tungabhadra Hydro-Electric Scheme by July 1956. My Government very rightly attach the greatest importance to rural electrification. About 310 villages and towns are receiving electricity at present. This number is expected to go up to 500 at the end of the First Five-Year Plan that is in less than a year's time. Provision has been made in the Second Five-Year Plan to provide electricity for about 1,800 more villages and towns.

7. *Roads* :—Three important bridge works, namely, a bridge across the Gowthami branch of the Godavari river at Alamur, East Godavari District, a bridge across the Pennar at Chennur in Cuddapah District and a bridge across the Tungabhadra near Kurnool will soon be taken up for execution. As regards the more important road communications, a road from Dornala to Srisailam, the famous pilgrim centre, is about to be taken up for execution, and a road from Maredumalli to Chintur in order to open up the agency area is under active examination.

8. *Labour*.—A beginning has been made in the fixation of minimum wages for agricultural labour in this State by notifying

14 villages in the districts of Srikakulam, Visakhapatnam, East Godavari, Nellore and Chittoor. The question of extending the provisions of the Act to agricultural labour in other areas is under consideration.

My Government have decided to implement the provisions of the Employees' State Insurance Act, 1948, relating to medical benefits in case of sickness, maternity and employment injury to industrial workers in selected centres.

9. *Industries* —The Second Five-Year Plan is expected to pay great stress on the development of industries throughout the country. Our State is industrially backward. My Government are taking measures to develop industries in the public and private sectors, so that the twin problems of unemployment and under-employment in our State might be solved to an appreciable extent. The following are the important measures which my Government have undertaken in this connection :

Expansion of Andhra Paper Mills, Rajahmundry.—Purchase of machinery and equipment at a total cost of Rs. 16.30 lakhs for these Mills has been sanctioned recently to facilitate the manufacture of bleached varieties of paper.

Large-scale Industries.—During the past six months, licences have been issued by the Government of India for the starting of five factories for the manufacture of textiles, sugar and cement, etc., in different places in this State. The Government of India have also under their consideration the establishment of a fertilizer factory near Vijayawada. My Government are also paying and will continue to pay due attention to the development of small-scale industries. Twenty-one schemes under this head have been prepared and submitted to the Government of India for approval and financial assistance. The estimated cost of these schemes is Rs. 29.94 lakhs. With a view to grant loans to small-scale and major industrial concerns in the State, a Board of Industries under the State Aid to Industries Act has been constituted in January 1955. For advancing loans on a large-scale basis to these industries, my Government propose to establish a Financial Corporation for Andhra shortly; and I would like to inform the House

23rd April, 1955]

that all hurdles which we at one time feared have been overcome in this connection.

Khadi and Village Industries —With a view to avoid overlapping and duplication of effort between the two sister organisations, namely, the State Khadi Department and the All India Khadi and Village Industries Board which as you know is a Central Agency created by the Government of India for the development of Khadi and Village Industries with the aid of funds placed at its disposal by the Centre, my Government have recently ordered the transfer of the State Khadi centres to the All-India Khadi and Village Industries Board.

Handloom Industry.—In order to develop the Handloom Industry in the State, the Government of India sanctioned an amount aggregating to Rs. 80.25 lakhs during the last two years 1953-54 and 1954-55 as the State Government's share from the Handloom Cess Fund. Out of this, an amount of Rs. 59.65 lakhs was spent on development schemes till the end of March 1955. A rebate at the rate of one anna six pies per rupee on sales of cloth of Rs. 2 and above in value is allowed under one of the schemes financed from the Handloom Cess Fund. This concession has helped to secure an increase in the average monthly sales of handloom cloth from a little over Rs. 11.02 lakhs during 1953-54 to a little over Rs. 12.57 lakhs during 1954-55.

10. *Welfare of Scheduled Tribes and Harijans.*—My Government are deeply interested in the welfare of Scheduled Tribes and in the development of scheduled areas. The Government of India have sanctioned for 1955-56 a sum of Rs. 15 lakhs as provisional grant under Article 275 (1) of the Constitution for schemes for the welfare of Scheduled Tribes and for the development of scheduled areas. Schemes costing Rs. 31.52 lakhs have been sent to the Government of India and they have been requested for a grant of Rs. 18.75 lakhs for 1955-56, (*i. e.*) for the current year.

The policy of my Government has been all through to ameliorate the condition of the Scheduled Castes by undertaking various welfare schemes. My Government have constituted a special fund of Rs. 10 lakhs in addition to the provision of Rs. 2.6 lakhs made in the Budget for the current year for the provision of house-sites free of cost to Harijans and other communities mentioned above.

Welfare of other Backward Classes.—In addition to the several beneficial measures already undertaken, my Government are awaiting the report of the Backward Classes Commission before further measures are undertaken.

11. *Education: Elementary Education.*—In the field of elementary education, my Government have sanctioned the opening of 1,000 single-teacher schools following the recommendation of the Government of India to provide employment for the educated unemployed.

Secondary Education.—My Government have also agreed to implement from the current year some of the more important of the recommendations of the Secondary Education Commission, namely, the starting of multi-purpose schools, introduction of diversified courses, improvement of teaching in core subjects and Improvement of libraries, equipment, etc.

National Cadet Corps and Auxiliary Cadet Corps.—A Five-Year Plan for the expansion of National Cadet Corps and Auxiliary Cadet Corps in the colleges and schools in the State has been drawn up. The expansion programme of the National Cadet Corps has been sent to the Government of India for approval and, of course, sanction of necessary grants. The State Government have participated in the Government of India's Scheme for the conduct of youth camps. Efforts are being made to provide a new fillip to the Bharat Scout and Guide Movement.

College Education.—The Government of India have approved the schemes for development of the Engineering Colleges at Kakinada and Anantapur at a total cost of Rs. 43.0 lakhs. The Government of India have also promised to give an interest-free loan of Rs. 4 lakhs for the construction of hostels in these two Colleges. My Government have decided to accept the recommendations of the Government of India and to implement the schemes for the development of these two Colleges during the current year.

As the demand for Civil Engineers is very much on the increase and will, I am sure, continue to increase, my Government are also considering how best the output from the Engineering Colleges could be progressively stepped up.

University Education.—In the field of University Educatiof, my Government have been actively considering the programme on development of Sri Venkateswara University.

12. *Co-operation.*—Provision having been made by amendment of the Reserve Bank of India Act for issuing medium-term loans to State Co-operative Banks, the Reserve Bank of India has recently sanctioned to the Andhra State Co-operative Bank under the State Government's guarantee a medium-term loan of Rs. 40 lakhs. This amount will be distributed to Central Banks to be loaned to ryots through primary societies for purposes like sinking of irrigation wells, purchase of oil engines, electric motors or pump-sets, reclamation of lands, etc.

My Government have decided to undertake a sample survey in order to assess the extent to which unemployment and under-employment are prevalent among ex-tappers on account of Prohibition. It is proposed also to devise measures to utilize toddy juice on a State-wide basis in all industrial and other socially useful ways to maximize employment in tapping itself. We are all keenly conscious of the need for immediate action to provide employment for tappers who have been put out of employment as a result of Prohibition.

13. *Urban Water-Supply and Drainage Scheme.*—Andhra has been allotted a sum of Rs. 1 crore for loans to municipalities for improving water-supply and drainage in municipal areas. It is expected that the whole of this amount will be distributed amongst municipalities according to their needs before the end of the year. The urgent need to improve water-supply in Visakhapatnam town has been realized, and the new Gosthani scheme estimated to cost Rs. 116.50 lakhs has been sanctioned and is being executed as a State capital scheme in the first instance. At the same time attention is also being given to water-supply and sanitation in the villages.

14. *District Boards.*—The life of the Special Officers of District Boards has been extended up to 10th December 1955 by a Presidential enactment. My Government are examining proposals for an alternative agency and after they arrive at a decision suitable legislation will be undertaken.

15. The Budget for 1955-56 was presented to Parliament and a vote on account obtained for a period of six months. The Budget for the financial year 1955-56 has to be presented to you. My Government propose to do this either towards the end of June or early in July next.

16. These and other matters will no doubt engage your attention during the present sitting. My Government have not yet time to formulate all their policies and legislative measures. Now that the excitement of election strife is over, I am confident that, you, my friends, will all settle down to promote the several beneficent measures you have been having in view and to which the people of the State are so eagerly looking forward I hope and pray that in all that you debate and undertake your sole aim will be the welfare of the millions of our fellow citizens in Andhra who have just returned you and that together we will march forward in the great and exciting task of the promotion of their prosperity and well-being.

Jai Hind